ప్రొ: వడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పాపయ్యపేట చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
చైర్మన్: వడకంటి వెంకటేశ్వర్లు
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 21 | సంచిక : 365 వెల : 4 గురువారం 12 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

- యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, డిసెంబర్11: యూ పీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్?కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ

వివరాలు 2లో

# వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

- కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, డిసెంబర్11: వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం : మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,డిసెంబర్11: కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సు మారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరి స్తున్నా మన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థా యిలో నిధులు రాలేదన్నారు. గతంలో తెలం గాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చి నట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలి పారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవల ప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.



# హైకోర్టులో మోహన్‌బాబుకు ఊరట..

హైదరాబాద్, డిసెంబర్11:టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబుకు రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. మంగళవారం సాయంత్రం జల్ పల్లిలోని నివాసం వద్ద కవరేజ్ కోసం వచ్చిన ఓ జర్నలిస్ట్ పై దాడి చేయడంతో మోహన్ బాబుకు రాచకొండ సీపీ నోటీసులు ఇచ్చారు. బుధవారం ఉదయం 10.30గంటలకు విచారణ హాజరుకావాలని ఆదేశించారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.రాచకొండ పోలీసుల నోటీసులపై స్టే ఇవ్వాలని మోహన్‌బాబు కోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. దీంతో ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి.. పోలీసులు ఇచ్చిన నోటీసులపై స్టే విధించింది. ఈ నెల 24 వరకు పోలీసుల ముందు హాజరుకు మినహాయింపు ఇస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. తదిపరి విచారణను అప్పటివరకు వాయిదా వేసింది.

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగాని ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ..
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ





హైదరాబాద్, డిసెంబర్11: తెలంగాన ప్రభుత్వంపై మండిపడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ లేఖ రాశారు. తెలంగాణ బతుకు ఛిద్రం అవుతు ంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అంటూ లేఖలో ప్రశ్నించారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?.. పదేళ్లలో మేం పేదల బతుకులు మార్చాం తప్ప.. పేర్లు మార్చలేదని అన్నారు. బిఆర్ఎస్ తలచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉండేవా? అని.. నీచ సంస్కృ తికి సీఎం రేవంత్ రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టకపోతే జరగబోయేది అదే అంటూ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని సర్కార్ అధికా రికంగా ప్రకటించలేదని.. అయినా, గ్రామాల్లో తల్లి లాగా తెలంగాణ తల్లి ఉండాలని.. అలానే విగ్రహాన్ని రూపొందిం చామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అయితే, తెలంగాణ తల్లి తలపై విగ్రహం, చేతిలో బతుకమ్మ తీసేశారని.. ఆ విగ్రహం కాంగ్రెస్ తల్లిలాగా ఉందని బిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాన్ని తీసేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ప్రజా విశ్వాసాలతో చెలగాటం సరికాదు:ఎంపి ఈటల




# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

- సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ



న్యూఢిల్లీ, డిసెంబర్11: ఇటీవల జరిగిన మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేప థ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమ య్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయిం చింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవిం ద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహా రాష్ట్రలోని హడ ప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడి పోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేష ణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరో పణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరు గైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది.

వివరాలు 2లో

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



హైదరాబాద్, డిసెంబర్11: ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# నా తండ్రి మాటే నాకు వేదవాక్కు : మంచు విష్ణు



హైదరాబాద్, డిసెంబర్11: తన తండ్రి మోహన్ బాబు చెప్పినందుకే.. ఇంట్లోకి వచ్చిన వారందరినీ బయటికి గెంటేశానని, ఆయన చెప్పిందే తనకు వేదవాక్కు అని నటుడు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి అనుమతి లేకుండా ఎవరూ ఇంట్లోకి వెళ్లకూడదని చెప్పారు. మీడియాతో మాట్లాడాలని తన తండ్రి నమస్కరిస్తూ వచ్చే సమయలో అంతా తోసుకుంటూ రావడం వల్ల.. ఒక తండ్రిగా ఆయన రియాక్ట్ అయ్యారని పేర్కొన్నారు.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# రేపట్నుంచే సచివాలయంలో 'ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్' అమలు



హైదరాబాద్, డిసెంబర్11: 12వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజా విశ్వాసాలతో చెలగాటం సరికాదు:ఎంపి ఈటల



హైదరాబాద్, డిసెంబర్11: ప్రజల విశ్వాసాలతో చెలగాటమాడం సరికాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయం మీద దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను ఈ ప్రాంత ప్రజలు పట్టుకుని పోలీసులుకు అప్పగిస్తే రోజులు గడిచినా ఇక్కడి ప్రజల మనోభావాలను పట్టించు కోకుండా ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరించిందని ఆరోపిం చారు. బుధవారం కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ అహంకారపూరితంగా ప్రజల మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. అపవిత్రమైన ఆలయప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు పూజలు నిర్వహిస్తుంటే వాటిని నిలువరించే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు.

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం,

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

/హైదరాబాద్, డిసెంబర్11: గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు.

# ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

హైదరాబాద్, డిసెంబర్11: సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీముత్యాలమ్మ గుడిలో అమ్మవారి పునఃప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో.. ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాలను కాపాడుకోవాలి.. విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు అన్నారు. ప్రజల విశ్వాసం కాపాడేలా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు. ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో నిర్మించడంతో పాటు.. పంచలోక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం



మానుకోవాలని హెచ్చరించారు. శ్రీ ముత్యాలమ్మ తల్లిని బీజేపీ ఎంపీ ఈటెల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

/హైదరాబాద్, డిసెంబర్11: సీఎం రేవంత్ రెడ్డి తెలం గాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదుఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా



లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గుర య్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

- రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, డిసెంబర్11: హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది.

## శ్యాం బాబు ఆధ్వర్యంలో... కోయిలకుంట్లలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కొలిమిగుండ్ల, డిసెంబర్ 11, (న్యూస్ 9):నంద్యాల జిల్లా కోయిలకుంట్ల పట్టణంలో పిసి వెంకటరమణ ఆర్టీసీ డిపోలో ప్రైవేట్ మెకానిక్ గా పని చేస్తున్నాడు. వెంకటరమణ ప్రమాదవశాత్తు డిపోలో మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు పూర్వపు విద్యార్థులు 1999 బ్యాచ్కు చెందిన విద్యార్థులు స్నేహితుడు మరణించడంతో మానవతా దృక్పథంతో వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని లక్ష్యం పెట్టుకుని 60000 రూపాయలను మరియు నిత్యావసర సరుకులను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.





## బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

వరంగల్ : మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వరంగల్ కమిషన్ సిటీ మొత్తము తనిఖీలు చేయడం జరుగుతుంది.

## మానవ హక్కుల పరిరక్షణ కు ప్రతి పౌరుడు కృషి చేయాలి

**ఆర్టీఐ మాజీ కమిషనర్, న్యాయ విద్యాలయ ఆచార్యులు, మాడభూషి శ్రీధర్**



మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ -11(న్యూస్ 9): అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10 ని పురస్కరించుకొని మానవ హక్కుల మండలి ఎన్ హెచ్ ఆర్ సి , ఎన్ జి ఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు అధ్యక్షతన మొదటి జాతీయ సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మి నరసింహ పంక్షన్ హాల్ ప్రాంగణంలో ఈ రోజు జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా కేంద్ర సమాచార హక్కుమాజీ కమీషనర్%e%నల్సార్ న్యాయ విద్యాలయ డీన్ మాడభూషి శ్రీధర్ పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభమై ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానాలు ప్రశంస పత్రాలు అందించడంతో ఈ కార్యక్రమం ముగిసింది.మనిషి పుట్టుక నుండి జన్మత స్వతగా వచ్చేవి సహజ హక్కులని,మనుషులందరికి సమానంగా హక్కులు ఉంటాయని,హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత కావాలని,సామాజిక స్పృహ తో హక్కుల పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాడభూషి శ్రీధర్ పిలుపు నిచ్చారు.అనేక మంది అక్షరంతో పోరాడి హక్కులు సాధించారని అన్నారు..స్థాపించిన 6నెలల్లోనే తెలంగాణ రాష్ట్రంలో 300మంది క్రియాశీల సామాజిక కార్యకర్తలు ఉన్నారని,మానవ హక్కుల కార్యకర్త అంటే ప్రభుత్వానికి,సమాజానికి వ్యతిరేకం అనే భావన ఉంటుందని,సమాజంలో రాజ్యంగ బద్ధంగా ఏర్పాటు చేయబడి సమాచార చట్టాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయం కోసం పోరాడుతున్నామని జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు అన్నారు..ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జిఒ నార్త్ జోన్ అధ్యక్షులు కోరిపెల్లి ప్రశాంత్,పెద్దపల్లి జిల్లా చైర్మన్ మాడిది దిలీప్ కుమార్ గౌడ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వైద్య శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచిడి కృష్ణమూర్తి, జిల్లా కోఆర్డినేటర్ డి సరిత, ఎన్జీవో పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు జాడి ప్రభాకర్, మంథని మండల ఉపాధ్యక్షుడు మజిం మనోజ్, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -11( న్యూస్ 9):పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన యాసం శ్రావణ్ - కృష్ణవేణి ల వివాహ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమంలో అయన వెంట నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య,రామిడ్ల మనోహర్,మల్లేపల్లి రాజ్ కుమార్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేడిపల్లి మొగిలి,యాసం మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

**- విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి - గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనాథ్**



మంథని, డిసెంబర్ -11( న్యూస్ 9): మంథని పట్టణ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలుర)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాల బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.... గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన కోరారు. గురుకులాల వల్ల విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడే తత్వం అలవర్చుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి సౌకర్యాన్ని అందజేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యం

**గురుకుల బాయ్స్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్**



మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -11 ( న్యూస్ 9): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలుర) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన బుధవారం ఆర్.బి.ఎస్.కె వైద్యులు విజయకుమార్, ఐశ్వర్య ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా రక్త పరీక్షలు, హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 5,6,7 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.... విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువు మీద శ్రద్ధ వహిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గురుకులాల పట్ల అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తుందని అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల హెల్త్ సూపర్వైజర్ కృష్ణకుమారి, ఫార్మసిస్ట్ శారద, ఏఎన్ఎం నిర్మల, సహాయకులు అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా : ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని / హైదరాబాద్, డిసెంబర్ - 11( న్యూస్ 9):తెలంగాణాను ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా, ఆధునిక సాంకేతికతకు చిరునామా మాగా అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. కృత్రిమ మేధ, జీవశాస్త్రాలు, టెక్నాలజీ రంగాల్లో దిగ్గజ సంస్థలను ఆకర్షించడం ద్వారా ఇప్పటికే పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా నిలిచిందని ఆయన తెలిపారు. బుధవారం నాడు న్యూజెర్సీ ఇన్నోవేషన్స్ ఇన్ స్టిట్యూట్, న్యూజెర్సీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలతో, టీ-హబ్ ఫౌండేషన్ వాణిజ్య, సాంకేతిక ఆవిష్కరణల భాగస్వామ్యంపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రతిభావంతులను ప్రోత్సహించడంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించడం ద్వారా భారతీయ అమెరికన్లు, వృత్తి నిపుణులకు న్యూజెర్సీ అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రం ఆర్థిక అభివృద్ధిని సాధిస్తుందన్న ఆశాభావం తనకు ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో న్యూజెర్సీ లెఫ్టినెంట్ గవర్నర్ తాహిషా వే, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీ హబ్ సిఇఓ సుజిత్ జాగిర్దార్, చీఫ్ డెవలప్ ఆఫీసర్ ఫణి కొండేపూడి తదితరులు పాల్గొన్నారు.

## చావోలు సుంకన్న మృత దేహానికి నివాళులు అర్పించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి



పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చావోలు సుంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ముచ్చుమర్రిలోని సుంకన్న కుటుంబాన్ని పరామర్శించి, మృతుడు కుటుంబానికి సానుభూతి తెలిపారు

## సామాజిక మాధ్యమాలో మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు కేంద్రం జవాబు



నంద్యాల : సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలు, పిల్లలపై వేధింపులకు పాల్పడేవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని లోక్ సభలో బుధవారం నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సవివరంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ జవాబు ఇచ్చింది. సామాజిక మాధ్యమాలలో మహిళలు, చిన్నారులను వేధిస్తున్నారని, వారి గౌరవ ప్రతిష్టలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగింది. దీంతో కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ ఎంపీ శబరి అడిగిన ప్రశ్నకు లోక్ సభలో జవాబు ఇచ్చింది. సామాజిక మాధ్యమాలలో మహిళలు, పిల్లలను వేధిస్తూ, అప్రతిష్టపాలు చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ, ఇతరులను దూషించడం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం రాష్ట్రాలు చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. భారత న్యాయ సంహిత 2023 చట్టం ప్రకారం సోషల్ మీడియా సైకోలపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. మహిళలు, పిల్లలు, వ్యక్తిగత డేటా, వ్యక్తిగత స్వేచ్ఛను, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023 అమలులో ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది.

## రాష్ట్రపతి నుంచి జాతీయ పంచాయతీ అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**అదనపు కలెక్టర్ : జే అరుణ శ్రీ**



మంథని /పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-11( న్యూస్ 9):పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. 2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నా కు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 75 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ వీర బుచ్చయ్య , జడ్పీ సీఈవో నరేందర్ రెడ్డి, డిఆర్డిఓ రవీందర్ , డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 80 లక్షల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు నెలాఖరు లోపు సేకరించాలి

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం**
**పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు చర్యలు**
**డిసెంబర్ 14 న డైట్ చార్జీల పెంపు లాంచ్**
**ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ లో డైట్ చార్జీల పెంపు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి పొంగులేటి**



పెద్దపల్లి, చేరాలరవీందర్ డిసెంబర్ - 11( న్యూస్ 9):రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా సంపూర్ణంగా సేకరించాలనిరాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ , తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, .... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీ లలో,మున్సిపాలిటీలలో,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాల ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. .రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,....ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏనాడూ రేవంత్ రెడ్డి
# జై తెలంగాణ అనలేదు



- డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన కేసీఆర్ దీక్షా ఫలితం
- తెలంగాణకు అడుగడుగునా అడ్డుపడ్డది కాంగ్రెస్
- ఫజల్ అలీ కమిషన్ సిఫారసులు తుంగలో తొక్కింది నెహ్రూ
- విద్యార్థుల ఆత్మ బలిదానాలకు కారణం కాంగ్రెస్
- రాజీనామాలకు వెన్ను చూపి పారిపోయిన చరిత్ర రేవంత్ ది
- తెలంగాణ విగ్రహం ఎక్కడా లేదని మాట్లాడటం అవగాహన రాహిత్యం
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు
- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం



**సిద్దిపేట, డిసెంబర్ 11**

రేవంత్ రెడ్డి చరిత్రలో ఏనాడు జై తెలంగాణ అనలేదని, ఉద్యమంలో పాల్గొనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే వంద ఎలుకలు తిన్న రాబందు తీర్థ యాత్రలకు పోయినట్టు, దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఆరోపించారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదని ఆయన పేర్కొన్నారు. నాటి కేంద్ర మంత్రి చిదంబరం నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు. నువ్ మార్చాల్సింది ప్రజల బతుకు.. విగ్రహాల మార్పు కాదన్నారు. తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చు ంటే ఇంతమంది చనిపోయే వారు కాదన్నారు. నాటి కేంద్ర మంత్రి చిదంబరం నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు. చంద్రబాబుని రాజీనామా చేయమంటే తుపాకీ పట్టు కుని వచ్చాడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ పోరాటం వల్ల కాదు బ్రిటీష్ వాళ్లే దయతలిచి స్వాతంత్ర్యం ఇచ్చారు అన్నట్టు రేవంత్ రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు.

తెలంగాణ గురించి సీఎం రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. లేకుంటే నీ రెండు కళ్ళ సిద్ధాంతం గుర్తుకు వస్తుందని తెలిపారు. ఫజల్ అలీ కమిషన్ సిఫారసులు తుంగలో తొక్కింది నెహ్రూ అని ఆయన ఆరోపించారు. రాజీనామా చేయకుండా వెన్ను చూపి పారిపోయిన వ్యక్తి సీఎం అని విమర్శించారు. తెలంగాణ తల్లిని మార్చడం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## మైనారిటీ డిక్లరేషన్ సంగతి
# ఏమైంది..?

- షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఏది?
- ఇమామ్, మోజెన్ లకు జీతాలు రావడం లేదు
- మైనార్టీల సమస్యలపై సిద్దిపేట నాయకులు స్పందించాలి
- సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం



**సిద్దిపేట, డిసెంబర్ 11**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న మైనారిటీ డిక్లరేషన్ ను అమలు చేయలేదని, ఎప్పుడు అమలు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ మొయిజ్ ప్రశ్నించారు. బుధవారం సిద్దిపేట లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేషం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు అరచేతిలో స్వర్గం చూపెట్టిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూ.4 వేల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైన ఇప్పటి వరకు మైనారిటీలకు మంత్రి పదవి ఇవ్వడానికి నాయకుడే దొరకలేదా సీఎంని ప్రశ్నించారు. కేసీఆర్ హయం లో డిప్యూటీ సీఎం తో పాటు రెండవ దఫా హెూమ్ మినిస్టర్ పదవి కూడా ఇచ్చారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు కు జ్యూడిషియల్ పవర్స్ ఇస్తా అన్న హామీ ఏమైందని, కబ్జా లో ఉన్న వాక్ఫ్ ల్యాండ్ ను కూడా బయటకు తీస్తామన్నా హామీలు ఏమయ్యాయన్నారు. ముస్లిం అమ్మయిల పెళ్లి కోసం షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు కేసీఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష తో పాటు తులం బంగారం ఇస్తానని హామినిచ్చిందని, ఇప్పటి వరకు తులం ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గురుకుల విద్యార్థులకు సరైన భోజనం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హరిశ్‌రావు పై పడిఏడిచే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట కోసం ఏంచేశారో చెప్పాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని డిమాండ్ చేశారు. సమావేశంలో కో ఆప్షన్ సయ్యద్, నాయకులుబాబుజని, మొయిజ్, అహ్మద్, లయిఖ్, చాంద్, గోరె మియా, కలీం, ఉస్మాన్, కరీం, శారు, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో విషాదం

**అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం - ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం**

మంచిర్యాల, డిసెంబర్11: అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు.

## మానవత్వం చాటుకున్న
# పోలీసులు

- మృతి చెందిన కానిస్టేబుళ్లకు ఆర్థిక సాయం
- ఇరు కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం
- డిపార్ట్ మెంట్ అండగా ఉంటుంది
: గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



**సిద్దిపేట, డిసెంబర్ 11**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాలకు తోటి పోలీసులు ఆర్థిక సాయం అందించి తమలోని మానవత్వం చాటుకున్నారు. దౌల్తాబాద్, రాయపోల్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ఈనెల 8న ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పరందాములు, వెంకటేశ్ కుటుంబాలను గజ్వేల్ ఏసీపీ కె. పురుషోత్తం రెడ్డి పరామర్శించారు. ఇరు కుటుంబాలకు తొగుట సర్కిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది సమీకరించిన రూ.3లక్షల నగదును ఇరు కుటుంబాలకు చెరో లక్షన్నర చొప్పున ఏసీపీ అందించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోవద్దని, డిపార్ట్ మెంట్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం తరపున రావాల్సిన బెనిఫిట్స్ ను సీపీ తో మాట్లాడి త్వరగా రావడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, బేగంపేట ఎస్ఐ అమృత్, రాయపోల్ ఏఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం
# మార్పు అవివేకం

- బతుకమ్మ ను తొలగించడం తెలంగాణ మహిళలను అవమానించినట్టే
- ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించడం నందిని సిధారెడ్డి గొప్ప నిర్ణయం
- మంజీరా రచయితల సంఘం
- సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం





**సిద్దిపేట, డిసెంబర్ 11**

తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖల్ని మార్చడం తెలంగాణ ప్రభుత్వ అవివేక చర్య అని మంజీరా రచయితల సంఘం పేర్కొన్నది. ఈ నిర్ణయాన్ని మంజీరా రచయితల సంఘం వ్యతిరేకిస్తున్నదని మరసం స్పష్టం చేసింది. తెలంగాణ తల్లి చేతిలో నుండి బతుకమ్మ ను తీసేయడం తెలంగాణ సంస్కృతిని, అస్థిత్వాన్ని అవమాణించడమే అవుతుందని మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్ రావు పేట యాదగిరి, మరసం ప్రతినిధులు అలాజ్ పూర్ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం వ్యక్తులు, రాజకీయ పార్టీలు తయారు చేసింది కాదనన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి పుట్టిన ఒక అస్థిత్వ పతాక తెలంగాణ తల్లి విగ్రహమని అన్నారు. 2005, 2006 ప్రాంతంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సందర్భంలో తెలంగాణ రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, రచయితలు విద్యావంతులు, మేధావులు కలిసి నిర్ణయించి తయారు చేయించిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని అన్నారు. విగ్రహం లో ఒక పార్టీ గుర్తు కనిపించే విధంగా తయారు చేయడం తెలంగాణ ప్రజల హృద యాలను గాయపరచడమే అవుతుందన్నారు. విగ్రహం మార్పు నిర్ణయం రాజకీయంతో కూడుకుని ఉన్నట్టు మంజీరా రచయితల సంఘం పేర్కొన్నది.

**నందిని సిధారెడ్డి నిర్ణయం అభినందనీయం...**

తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖల్ని మార్పు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ తల్లి విగ్రహం నుండి తెలంగాణ సాంస్కృతిక చిహ్నామైన బతుకమ్మను విగ్రహం నుండి తొలగించడాన్ని నిరసిస్తూ ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి ప్రభుత్వం ఇస్తామన్న పురస్కారాన్ని, కోటిరూపాయల నగదు, 3 వందల గజాల స్థలాన్ని తిరస్కరించడం అభినందనీయమని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు అన్నారు. తెలంగాణ తల్లి కి జరిగిన అవమానంగా భావించి సిధారెడ్డి.. ప్రభుత్వం ఇవ్వజూపిన నిజరానా ను తిరస్కరించడం గొప్ప విషయంగా అభివర్ణించారు.

ఆయన నిర్ణయం మంజీరారచయితల సంఘానికి ఆయన పుట్టిన జిల్లా అయిన సిద్దిపేట జిల్లా కు, సిద్దిపేట జిల్లా కవులకు, కళాకారులకు గర్వకారణమని అన్నారు.

## మోహన్ బాబు పద్మశ్రీ ని
# వెనక్కి తీసుకోవాలి

- జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదు
- జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి
- హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- టీయూడబ్ల్యూజే అధ్యక్షులు రంగాచారి డిమాండ్
- సిద్దిపేట ప్రెస్ క్లబ్ నుంచి పాత బస్టాండ్ వరకు జర్నలిస్టుల ర్యాలీ










**సిద్దిపేట, డిసెంబర్ 11**

మోహన్ బాబు ఇంటి వద్ద మీడియా జరలిస్ట్ ల పై మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మోహన్ బాబు కి ఇచ్చిన పద్మశ్రీ ని వెనక్కి తీసుకోవాలని సిద్దిపేట జిల్లా టీయుడబ్ల్యూజే ఇజేయూ అధ్యక్షులు రంగాచారి డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన దాడిని మీడియా మీదనే జరిగిన దాడిగానే భావించడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల పై మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ బుధవారం సిద్దిపేటలో ప్రెస్ క్లబ్ నుంచి పాత బస్టాండ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ ఛానెల్ కు చెందిన మీడియా ప్రతినిధి పై మోహన్ బాబు దాడి హత్యాయత్నం చేయడానికే ప్రయత్నించినట్లు వారు పేర్కొ న్నారు. మోహన్ బాబు సినిమాలోనే విలన్ కాదు నిజ జీవితంలో కూడా విలన్ అని మండి పడ్డారు. ఇది అప్రజాస్వానిక చర్య అని, పత్రిక స్వేచ్ఛని అరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బౌన్సర్ల ద్వారా మోహన్ బాబు జర్నలిస్టుల మీద దాడి చేయడం, వీడియో గ్రాఫర్ మీద దాడి చేయడం, కెమెరాలను ధ్వంసం చేయడం ఇది పూర్తిగా మీడియా మీద జరిగినటువంటి దాడిగానే భావిస్తున్నా మన్నారు. ఆయన మీద హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను కచ్చితంగా జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తేనే ఇలాంటి చర్యలు ఆగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్,జిల్లా నేతలు నాయిని సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీను గౌడ్,ఫయాజ్,ఆకుల పాండు, చిటు కుల మైసారెడ్డి, రమణారావు,పాతర్ల వెంకటేశం, రఘు నంద స్వామి,సుభాశ్,రాజు,మజ్జు,దాస శ్రీనివాస్,సాజి ద్,సుజిత్ రెడ్డి, రాజు,ఐత శ్రీనివాస్,గందే నాగరాజు,రామకృష్ణ, రాజబాబు, శివతేజ,మల్లారెడ్డి, మహేశ్,సతీష్, జనార్దన్,ఇంద్ర శేఖర్,సాయి, రజనీకాంత్ గౌడ్, మురళీ,గిరి,ఎల్లోర్,చందు, నరేష్,బాబురావు, సతీష్ గౌడ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

- జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు
- మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్దిపేట, డిసెంబర్ 11**

ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మోహన్ బాబుకు మానసిక స్థితి సరిగా లేనట్లు ఉందని, అతన్ని వెంటనే ఎర్రగడ్డలోని మానసిక రోగుల కేంద్రానికి పంపించాలన్నారు. ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహించ బోరన్నారు. జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన మోహన్ బాబు పై పోలీసులు సుమోటో కింద వెంటనే నాన్ బేయిలేబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యదారీ మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాయాజుద్దీన్, ఫయాజ్, నజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కుట్ర భగ్నం

**శ్రీనగర్, డిసెంబర్11 :** జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాద కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధశారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడికి చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి.

## పారదర్శకంగా
# ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలి
- జిల్లా కలెక్టర్ మనుచౌదరి
- మిట్టపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన





**సిద్దిపేట, డిసెంబర్ 11**

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ మను చౌదరి ఇందిరమ్మ కమిటీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు చేయాలన్నారు.

ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లులు పరిశీలించుకుని అవి సరైనవని ధృవీకరించుకున్న తరువాతే యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. గ్రామాల్లో మున్సిపాలిటీ లలో అర్హులై న ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ప్రజాప్రతినిధులకు సూచించారు ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ సలీం, ఎంపీడీఓ, సూపర్ వైజర్లు, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఆలయ డైరెక్టర్‌గా
# రేపాక స్వామి



- అభినందనలు తెలిపిన డీసీసీబీ చైర్మన్ దేవేందర్ రెడ్డి

**కొండపాక, డిసెంబర్ 11**

పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైల మల్లికార్జున దేవాలయంలోని వడ్డెర, వడ్డెరాజుల సామాజిక సత్రం డైరెక్టర్ గా సిద్ధిపేట జిల్లా కొండపాక మండల కేంద్రానికి చెందిన రేపాక స్వామి నియామకమవడం పట్ల డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సత్రం చైర్మన్ జరిపట్టి రాములు నేతృత్వంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీశైల మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రేపాక స్వామిని నియమించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా రేపాక స్వామికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుండి శ్రీశైల దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా కమిటీ ఆదేశాల మేరకు సేవల%శీ%దించాలని సూచించారు. అనంతరం కొండపాక వడ్డెర కులస్థులు, గ్రామస్థులు రేపాక స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ యువకులు, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి కి జ్యోతిష్య పరిహార భాస్కర' బిరుదు

- అభినందనలు తెలిపిన మిత్రులు,కుటుంబ సభ్యులు




**సిద్దిపేట, డిసెంబర్ 11**

సిద్దిపేటకు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డికి అరుదైన బిరుదు లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి పట్టణంలోనీ మహతి ఆడిటోరియంలో జ్యోతిష్య రంగంలో ఆయన చేసిన సేవలకు ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు కేపీ, నాడీ సెమినార్ లో భాగంగా డాక్టర్ రాజేశ్వర్ రెడ్డిని 'జ్యోతిష్య పరిహారభాస్కర' బిరుదుతో సత్కరించారు. తిరుపతిలో ప్రముఖులు ఆయనను అభినందించారు. రాజేశ్వర్ రెడ్డికి అవార్డు రావడం పట్ల ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ఢిల్లీల్లో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్11 :** ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు.చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అభివృద్ధిలో దూసుకుపోతున్న బోడుప్పల్

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- అభివృద్ధి మరియు సంక్షేమం రెండు ముఖ్యమే డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి డిసెంబర్ 11:** అభివృద్ధి మరియు సంక్షేమం రెండు సమ ప్రాధాన్యతలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో రూ.135.50 లక్షలతో ,15 వ డివిజన్ లో రూ.48 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మరియు కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బింగి జంగయ్య యాదవ్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో బంగారు పతకం సాధించిన విద్యార్థి

- మాల సంఘం బుద్ధి ష్ట్ సొసైటీ సంఘం సభ్యుల ఘన సన్మానం



**కోరుట్ల డిసెంబర్ 11:** ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షె ట్టిపెట్ టౌన్ లో జరిగిన 4వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 20 24 పోటీలలో జె .కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణా నికి చెందిన గోరుమంతుల శ్రీకేష్ కరాటే కటస్ విభాగంలో బంగారు పతకం సాధించి సందర్భంగామెట్ పల్లి ఇందిరానగర్ మాల కుల సం ఘ పెద్ద మనుషులు కుల సంఘ సభ్యులు మరియు బుద్దిస్ట్ సొసైటీ సొసైటీ సభ్యులు మరియు ఎస్సీ ఎస్టీ జేఏసీ కోరుట్ల నియోజకవర్గం జేఏసీ సభ్యులు శాలువాతో సన్మా నం చేసి అభినందించారు అట్లాగే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పొట్ట రాజేశ్వర్ సొమిడి రాజ య్య దయ్యా నందయ్య నిరటి న రేందర్ దయ్య రఘు బర్ల సాయ న్న హన్మాండ్లు బడే లక్ష్మన్ బాల్క శంకర్ కుల సంఘ సభ్యులు సొసై టీ సభ్యులు జెసి సభ్యులు తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యో గులకు సంఘీభావం తెలియజేసిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**కోరుట్ల డిసెంబర్ 11:** జగిత్యాల జిల్లా కేంద్రంలో తహ సీల్దార్ కార్యాలయం ముందు ధ ర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగు లకు సంఘీభావం తెలియజేసిన జ గిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్రశిక్షా ఉద్యోగులు అంకితభా వంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యో గులు భావితరానికి బాటలు వేసేది విద్య అయినప్పటికీ అదే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవి తంలో అనేక ఒడిదుడుకులను ఎ దుర్కొంటున్నారు విద్యాశాఖలోని సమగ్రశిక్షా మన రాష్ట్రంలోని వి ద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఈ స మగ్ర శిక్షాలో క్రింది విధంగా రోస్టర్ మెరిట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరి యు వ్రాతపరీక్ష ద్వారా జిల్లా కలె క్టర్ చైర్మన్ ఉన్న కమిటీచే ఇంట ర్వ్యూలలో కనబర్చిన ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలలో ఉంటా రు జిల్లా స్థాయిలో మండల స్థాయి లో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో పాఠ శాల స్థాయిలలో సుమారు 18 సం వత్సరాల నుండి దాదాపు 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం తమ నైపు ణ్యాలు మరియు కృషిని అంది స్తున్నారు వారిలో చాలామంది ఆ ర్థికంగా వెనుకబడి ఉన్నారు వారి యొక్క స్థితిగతులను దృష్టిలో ఉం చుకొని అన్ని సమస్యలను పరి ష్కరించాలని కోరారు 1) సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు మినిమం పేస్కేల్ కల్పించాలి.2) ప్రతి ఉద్యో గికి జీవిత భీమా 20 లక్షలు ఆరో గ్య భీమా 10 లక్షల సౌకర్యం క ల్పించాలి3) ఎస్ ఎస్ ఏ ఉద్యో గులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.4) ప్రభుత్వ మరియు వి ద్యాశాఖ నియామకాలలో వెయి టింగ్ కల్పించాలి పై డిమాండ్లతో విద్యాశాఖ సమగ్రశిక్షా ఉద్యోగులు నిరసనలు కొనసాగించిన క్రమంలో వరంగల్ జిల్లాలో తేది: 13-09-20 23 న నేటి ముఖ్యమంత్రి వారియొ క్క ధర్నా పాయింట్ వద్దకు వచ్చి వారి నిరసనకు మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతర్వా త సచివాలయానికి పిలిచి వారి డి మాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇం తవరకు ఎలాంటి హామీలు నెరవే ర్చలేదు.కాబట్టి ఇప్పటికైనా ఈ ప్ర భుత్వం కళ్లు తెరిచి వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలని కోరుతు న్నాము.

# మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- WJI (వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా)



**హైదరాబాద్, డిసెంబర్ 11:** మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి తీవ్రంగా గర్హనీయం. ప్రశ్న అడిగిన పాత్రికేయుడి నుంచి మైక్ లాక్కొని, దుర్భాషలాడుతూ బలంగా దాడి చేయడం దారుణం. కుటుంబ వివాదాలు రచ్చకెక్కి, ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో మీడియా ప్రతినిధులు మంగళవారం జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటికి మీడియా ప్రతినిధులు చేరుకు న్నారు. టీవీ 9 ప్రతినిధి రంజీత్ ఏం జరిగింది? చెప్పండంటూ మోహన్ బాబును ప్రశ్నించగా..ఏం చెప్పాలా అంటూ ఆవేశంగా మైక్ లాక్కొని దాంతోనే బలంగా కొట్టారు. పోలీసులు ఉన్న సమయంలోనూ ఆయన అత్యంత ఆవేశంతో మీడియాపై దాడికి పాల్పడ్డారు. దీనిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (WJI) తీవ్రంగా ఖండిస్తోంది . మీడియాపై దాడికి పాల్పడీన మోహన్ బాబుపై కేసుపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రావికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# చెడిపోయిన బోరు బావికి మరమ్మతులు

- బుర్ర మహేందర్‌ను అభినందించిన కాలనీవాసులు



**కోరుట్ల డిసెంబర్ 11:** మెట్ పల్లి పట్టణంలోని ఆరవ వార్డు లో గల బోరుబావి కొంతకాలంగా చెడిపో వడం తో బీడీ కాలనీ వాసు లు ఈ సమ స్య ఆరో వార్డు కాంగ్రెస్ ఇంచార్జి బుర్ర మ హేందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెం టనే స్పందించి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తో మా ట్లాడి ఇట్టి సమస్యను వెంటనే పరిష్క రించాలని కోరగా వారు వెంటనే మున్సి పల్ కమిషనర్ తో ఫోన్ లో లోమాట్లాడి బోర్ రిపేర్ వేయించాలని ఆదేశాలు జారీ చేయగానే మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అధికారులకు చెడి పోయిన బోరును రిపేర్ చేయమని చెప్పగానే రిపే ర్ చేయడం జరిగింది ఆరవ వార్డు బీడీ కాలనీ వాసులు జు వ్వాడి నర్సింగ రావు కి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జె ట్టి లింగం కి మరియు ఆరవ వా ర్డ్ ఇంచార్జి బుర్ర మహేందర్ గౌడ్ దేవుల పల్లి శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# "డిగ్రీ" సెమిస్టర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి



**కోరుట్ల డిసెంబర్ 11:** నేటీ (గురువారం) నుంచి ప్రారంభం కానున్న డిగ్రీ ప్రథమ ద్వితీయ తృ తీయ సంవత్సరాలకు సంబంధిం చిన ఫస్ట్ థర్డ్ ఫిఫ్త్ సెమిస్టర్ లకు సంబంధించిన పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించాలని మెట్ పల్లి ప్ర భుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ కే.వేంకయ్య ప్రిన్సిపాల్ లకు సూచించారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ క ళాశాల ప్రిన్సిపాల్ చాంబర్ లో బు ధవారం రోజున స్థానిక ప్రైవేటు డి గ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో అ త్యవసరంగా సమావేశం జరిగిం ది.ఈ సమావేశానికి అధ్యక్షత వ హించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ బీ.ఏ బీ.కాం మరియు బీ.ఎస్సీ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరాలకు సంబంధించిన ఫస్ట్ థర్డ్ ఫిఫ్త్ సెమి స్టర్ ల పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయని ఈ పరీ క్షలను సక్రమంగా మరియు ప్రశాం తంగా నిర్వహించాలని పిలుపుని చ్చారు హాల్ టికెట్లు ఉన్న విద్యార్థు లను మాత్రమే పరీక్షలకు అనుమ తి ఇస్తామని ఈ సెమిస్టర్ లపరీక్ష లు విజయవంతం అయ్యేటట్లు చూడాలని ఆయనసూచించా రు.విద్యా ప్రమాణాలను పెంచడా నికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ పరీక్షలలో విద్యార్థులువిజయం సాధించాలని ఆయన ఆకాంక్షిం చారు ఈ పరీక్షా కేంద్రంలో విద్యార్థు లకు ఎలాంటి సమస్యలు తలెత్త కుండా చూస్తామని మెట్ పల్లి ప్ర భుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్య ప్రకటించారు.ఈ సమా వేశంలో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సంతోష్ డి.రాజు సాహితి డిగ్రీ కళా శాల వైస్ ప్రిన్సిపాల్ గంగారాం అరో రా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి తో పాటు స్థానిక కళాశాల సీనియ ర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవన్న కళా శాల ఎగ్జామినేషన్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్.ఓ.డి మనోజ్ కుమార్ బోధనబోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల స హాయ సహకారాలను అందిస్తా మని సమావేశం ఏకగ్రీవంగా తీర్మా నం చేసింది.మెట్ పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల లతో సమావేశం నిర్వహించడం విశేషం.

# కాపర్ వైర్ దొంగిలించి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్



**గోదారిఖని: డిసెంబర్ 11:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడికే 2 ఇంక్లైన్ మైన్ పరిధిలో ఉన్న సింగరేణి కి సంబంధించిన కాపర్ వైర్‌ని దొంగిలించి అక్రమంగా హైదరాబాద్ కు రవాణా చేస్తుండగా పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి టాస్క్ ఫోర్స్ సిబ్బంది గోదావరిఖని అడ్డగు ంటపల్లి వద్ద మహేంద్ర ట్రాలీ ని ఆపి తనిఖీ నిర్వహించగా అందులో 65 కిలోల కాపర్ వైర్ ను గుర్తించారు. డ్రైవర్ ను అందులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు దొంతుల శ్రీనివాస్, ముత్యాల ఐలయ్య డ్రైవర్ అని తెలిపారని, వెంటనే నిందితులిద్దరిని మరియు ట్రాలీ ని, అందులో ఉన్న కాపర్ వైర్ సాధినంచేసుకొని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ లకి అప్పగించారు.

# సెంచరీ మ్యాట్రెసెస్ నూతన స్టోర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, డిసెంబర్ 11 :** దేశం యొక్క స్లీప్ స్పెషలిస్ట్ సెంచరీ మ్యాట్రెస్సెస్ 35 సం.లకు పైగా విస్తరించి ఉన్న వారసత్వ వైభవంతో విజయవాడలోని గవర్నర్‌పేటలో తన కొత్త సెంచరీ మ్యాట్రెస్‌ల ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను హొసన్నా మినిస్ట్రీస్ పీఎస్.రమేష్ తో పాటు పవన్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి బి.చంద్రశేఖర్ రావు తదితర అతిథులతో కలసి నూతన స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు సెంచరీ ఫైబర్ ప్లేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఇది వినియోగదారులకు అత్యద్భుతమైన సేవలను అందించడంతో పాటు వారి నిద్ర సమస్యలకు ఉత్తమ పరిష్కారాలను అందించనుందని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

- పాల్గొన్న పలు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థి వికలాంగులు





**/మేడ్చల్ మల్కాజిగిరి: డిసెంబర్ 11:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో WDO స్వర్ణలత, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహి ంచి బహుమతులు అందజేశారు. పలు సంఘాల రాష్ట్ర అధ్యక్షు లు ప్రధాన కార్యదర్శులు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వికలాం గులు అధికారులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు. పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు.

# ఖనిలో పోలీసుల విస్తృత తనిఖీలు..!

**గోదావరిఖని: డిసెంబర్ 11:** నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవు హెచ్చరించిన సిఐ. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనదారులను ఆపి డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## దళితుల భూమిని కబ్జా చేసిన భూకబ్జాదారునిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మంథని ప్రతినిధి:** కూచిరాజ్ పల్లి శివారులోని సర్వే నెంబర్ 27 భూమి1983 లో వచ్చిన వరదల కారణంగా అక్కడ నివసిస్తున్న మాదిగ కులస్తులు అక్కడినుండి తమ నివాసాలను ఖాళీ చేసి ప్రస్తుత కూచిరాజ్ పల్లి లో నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అతి విలువైన ఈ భూమిపై కన్నేసిన గౌతం సత్యనారాయణ అనే వ్యక్తి గత 30 సంవత్సరాల నుండి ఈ పూర్తి భూమిని కబ్జా చేసి అమాయకులైన దళిత మాదిగలకు చెందిన ఈ భూమిని అప్పటినుంచి అనుభవిస్తున్నాడు. మా భూమి మాకు అప్పగించమని ప్రశ్నించిన అమాయకపు దళిత మాదిగలను అనేక సంవత్సరాల నుండి మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తు వచ్చాడు.ఇటీవల కాలంలో ఈ భూమిని ఇతరులకు అమ్మినట్టు తెలియగా,ఇక్కడ వెంచర్ ఏర్పాటు చేసి టెంట్ వేసి భూమి పూజ చేస్తున్నట్టు గమనించిన కూచిరాజ్ పల్లి దళిత మాదిగలు బుధవారం రోజున వెంచర్ వేసిన వారిని అడ్డుకొని గతం నుండి వారికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించి మా భూమి మాకు అప్పగించవలసిందిగా కోరుతూ మాకు సంబంధించిన దళితుల భూమిలో ఏమైనా అక్రమ కట్టడాలు కానీ ఫ్లాట్లు పెట్టడం కానీ జరిగితే తీవ్ర ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని సున్నితంగా అక్కడ వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది.

## దళితుల భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మంథని,ప్రతినిధి:** కూచిరాజ్ పల్లి శివారులోని సర్వే నెంబర్ 27 భూమి1983 లో వచ్చిన వరదల కారణంగా అక్కడ నివసిస్తున్న మాదిగ కులస్తులు అక్కడినుండి తమ నివాసాలను ఖాళీ చేసి ప్రస్తుత కూచిరాజ్ పల్లి లో నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అతి విలువైన ఈ భూమిపై కన్నేసిన గౌతం సత్యనారాయణ అనే వ్యక్తి గత 30 సంవత్సరాల నుండి ఈ పూర్తి భూమిని కబ్జా చేసి అమాయకుల కు చెందిన ఈ భూమిని అప్పటినుంచి అనుభవించడమే కాక మా భూమి మాకు అప్పగించమని ప్రశ్నించిన నాయకులను అనేక సంవత్సరాల నుండి మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తు వచ్చాడు. ఇటీవల కాలంలో ఈ భూమిని వారి ప్రమేయం లేకుండా ఇతరులకు అమ్మినట్టు తెలియగా, ఇక్కడ వెంచర్ ఏర్పాటు చేసి



టెంట్ వేసి భూమి పూజ చేస్తున్నట్టు గమనించిన కూచిరాజ్ పల్లి దళితులు బుధవారం రోజున వెంచర్ వేసిన వారిని అడ్డుకొని గతం నుండి వారికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించి మా భూమి మాకు అప్పగించవలసిందిగా కోరుతూ మాకు సంబంధించిన భూమిలో ఏమైనా అక్రమ కట్టడాలు కానీ ఫ్లాట్లు పెట్టడం కానీ జరిగితే తీవ్ర ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని సున్నితంగా అక్కడ వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడపాక మల్లేష్ ,నాగేల్లి జానీ,ముక్క భూధమ్మ,దూడపాక శ్రీధర్,దూడపాక శంకర్,దూడపాక భూమయ్య,దుడపాక సమ్మయ్య,దూడపాక నర్సమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి...

**గోదావరిఖని: డిసెంబర్11:** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ అలోచనలను అలవర్చుకొని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి అన్నారు. ఎన్.టి.పి.సి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మూడు రోజుల పాటు జరగనున్న పెద్దపల్లి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక, ఇన్ స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ప్రారంభించారు. ఎంఎల్సీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి





వినియోగించుకోవాలని సూచించారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సన్మార్గంలో నడిచేలా, సత్ప్రవర్తనతో మసలుకునేలా చూడాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మాట్లాడుతూ, పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడడంతో పాటు స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం నేర్చుకుంటారన్నారు. డి.ఎల్.బి.వి.పిలోని ఏడు ఉప అంశాల్లో 241, డి.ఎల్.ఇ.పి.సిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్టు డి.ఇ.ఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు వివిధ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి సాధించిన అవార్డుల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొలిపాక సుజాత, రామగుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మోహన్, మండల విద్యాధికారులు టి.విమల, కె.ఏకాంబరం,స్వర్ణలత పలువురు ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గైడ్ టీచర్స్, బాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. అంతకు ముందు ఎన్.టి.పి.సి పాఠశాల విద్యార్థినిలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకున్నది. మ్యాజిక్ రాజా యాంకరింగ్ అలరించింది.

# మంచిర్యాల జిల్లాలో విషాదం

- అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం
- ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం

**మంచిర్యాల, డిసెంబర్11:** అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జర్గ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అప్పుల బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీవీ జర్నలిస్ట్ పై మోహన్ బాబు దాడి సరికాదు

### - దాడిని ఖండించిన గోదావరిఖని ప్రెస్ క్లబ్



**గోదావరిఖని: డిసెంబర్11:** హైదరాబాద్ లోని జల్ పల్లిలో మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్ళిన టీవీ 9 జర్నలిస్ట్ రంజిత్ పై మోహన్ బాబు దాడి చేయడాన్ని గోదావరిఖని ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. మంచు మనోజ్ తో పాటు జర్నలిస్ట్ లు ఇంటిలోకి వెళ్ళిన సమయంలో మోహన్ బాబు టీవీ లోగోను చేతిలోకి తీసుకుని జర్నలిస్ట్ పై దాడికి పూనుకున్నాడని, వార్త సేకరణలో ఉన్న జర్నలిస్ట్ పై మోహన్ బాబు ఇలా వ్యవహరించడం సరికాదని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, గసికంటి రవీందర్, మామిడి కుమారస్వామి, విలాసాగరపు శ్రీనివాస్, కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు ఎం.వంశీ, జక్కం మారుతి, అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, కోల లక్ష్మన్, జక్కం సత్యనారాయణ, ఎ.రవీందర్ రెడ్డి, దయానంద్ గాంధీ, డి.మాధవరావు, కె.చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, కెఎస్ వాసు, ఇజ్జగిరి సమ్మయ్య, జీవన్ బాబు, పి.భిక్షపతి, పాలకుర్తి విజయ్ కుమార్,దబ్బెట శంకర్, గోలి సమ్మిరెడ్డి, భైరం సతీష్, మామిడి సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, గంట రవీందర్, మూల శంకర్, మ్యాజిక్ రాజా, తదితరులు పేర్కొన్నారు. జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## దళితులంటే ఏఐటీయూసీ నాయకత్వానికి చిన్న చూపు..!




**/గోదావరిఖని: డిసెంబర్ 11:** సింగరేణిలో 25 సంవత్సరాలుగా పనిచేసానని అలాగే ఏఐటీయూసీ తెలంగాణ ప్రజానాట్యమండలి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళా రంగంలో పనిచేస్తున్న నాకు మెడికల్ అన్ఫిట్ పేరుతో సింగరేణి ఉద్యోగం నా కుమారుడికి వస్తుంది కదా అని ఆశపడి నమ్మితే తడిగుడ్డతో గొంతు కోశారని ఏఐటీయూసీ సీతారామయ్య పై ఇనుముల రాజమౌళి ఆరోపించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో విలేకరులతో రాజమౌళి మాట్లాడతూ, సింగరేణిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న నేను ఏఐటియుసిలో ప్రజానాట్యమండలి కళాకారుడిగా ప్రజలను చైతన్యం చేస్తూ ఏఐటియుసికి చాకిరి చేశానని మెడికల్ బోర్డులో తమ కుమారుడికి ఉద్యోగం వస్తుందని ఆశపడి సీతారామయ్యను కలిస్తే నా దగ్గర నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని ఇన్వాల్వేషన్ చేయిస్తానని నమ్మబలికి బోర్డులో అన్ఫిట్ చేయించలేదని అన్నారు. ఇదేంటని సీతారామయ్యను అడిగితే టైం ఉంది కదా చేపిస్తా అని నాన్చుతో తప్పించుకు తిరుగుతున్నాడని గత మూడు రోజుల క్రితం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో అడుగగా తీవ్ర వాగ్వాదం జరిగిందని ఎవరికైనా చెప్పుకో అని బెదిరించారని ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే నాకు అన్యాయం చేశారని ఆరోపించారు. తిరిగి రెండు రోజుల క్రితం 2లక్షలు ఇచ్చారని ఉద్యోగం మాత్రం రాదని అంటున్నారని తన కుటుంబాన్ని రోడ్డుపై వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకుండా ఉండేలా సిపిఐ పార్టీ ఏఐటియుసి సంఘం సీతారామయ్య పై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

## విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం




**మేడ్చల్ మల్కాజిగిరి, బోడుప్పల్ డిసెంబర్ 11:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుడమి హై స్కూల్ బోడుప్పల్ లో మేడిపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ మరియు షీ టీమ్స్ సంయుక్తంగా విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్. గోవిందరెడ్డి. సీఐ మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఎప్పటికప్పుడు టెక్నాలజీని వినియోగించుకుని సాంకేతికతను అందుపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చెడు వ్యసనాలకు బానిస కావద్దని, ఉపాధ్యాయుల పట్ల, పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు ముఖ్య కారణం ఒకటి అత్యాశ రెండు అమాయకత్వం ఈ రెండు కారణాలవల్ల సైబర్ నేరాలు జరుగుతాయని తెలిపారు.ఏదైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ సమాజంలో మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితులలో పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, తల్లిదండ్రుల ప్రవర్తన ఆధారంగానే విద్యార్థుల ప్రవర్తన సమాజంలో ఉంటుందని, ఇన్స్పెక్టర్ సూచించారు,

## అంబెద్కర్ జాతీయ అవార్డుకు దినేష్ ఎంపిక.!



**గోదావరిఖని: డిసెంబర్ 11:** డిసెంబర్ 15న న్యూడిల్లీలో జరిగే కార్యక్రమంలో జాతీయ అవార్డు అందు కొనున్నారు.డాక్టర్ బి.అర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు - 2024 సంవత్సరానికి గాను ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు, డిహెచ్పిఎస్ నేత మద్దెల దినేష్ ఎంపికైనట్లు బిఎస్ఏ జాతీయ అవార్డు కమిటి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ బుధవారం ప్రకటించారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటిల సమస్యలకై మరియు నిరంతరం ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా పేదల పక్షాన నిలబడుతున్న దినేష్కు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. 15న న్యూఢిల్లీలో జరిగే 5వ నేషనల్ కాన్ఫరెన్స్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును దినేష్ కి అందజేయనున్నట్లు తెలియజేశారు.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి..

### - విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి: ప్రిన్సిపాల్ శ్రీనాథ్..



**మంథని:** విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలురలో ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురుకులాల వల్ల విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడే తత్వం అలవర్చుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి సౌకర్యాన్ని అందజేస్తుందని వారు పేర్కొన్నారు. సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ జిల్లాలో కారు ప్రమాదం...

**నర్సంపేట్:** వరంగల్ జిల్లా: నర్సంపేట మండలం మాధన్నపేటలో చెరువు కట్ట పై ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెరువులో పడి మునిగి పోయినది. ఈ కారులో ఇద్దరు ప్రయాణిస్తున్న సమాచారం కారు పాదుపుతప్పి పడిపోతున్న సమయంలో డోరు ఊడడంతో ప్రమాదం నుంచి తప్పించుకుని బయటపడ్డాడు. డ్రైవర్ కార్ లో ఉన్నట్టు అనుమానిస్తున్నారు.కారులో డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి ఉండగా ఒకరు డోరు తీసుకుని బయట పడ్డట్టు సమాచారం..కారు బయటకు తీసేందుకు పోలీసుల గజ ఈతగాల్లతో వెతుకుతున్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎస్సీ వర్గీకరణ కమిషన్ కలిసిన కాంగ్రెస్ నాయకులు నాగరాజు



**నల్గొండ జిల్లా:**ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన నల్లగొండ కు విచ్చేసిన డా"జస్టిస్ ష మీమ్ అక్తర్ గారిని యూత్ కాంగ్రెస్ నాయకులు కుడుతాల నాగరాజు మాదిగల కు జరుగుతున్న రాజకీయ, విద్య, సాంకేతిక రంగాలలో అన్యాయము జరుగుతుందని తెలుపడము జరిగింది. అదే విధంగా వర్గీకరణ ఎంత తొందరగా జరిగితే అంత తొందర గా మాదిగల కు న్యాయము జరుగుతుంది అని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఆధ్వర్యంలో సర్వే జప్తి నాచారంలో





**కొండపాక మండల్:** పేదప్రజలకు స్వంతింటిని అందజేయాలనే మంచి ఆలోచనతో ఉన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా బుధవారం రోజు మండల పరిధిని లోని జప్తి నాచారం గ్రామం లో పంచాయితీ కార్యదర్శి రాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం వజ్రవ్వ, వి సవిత, సిహెచ్ రమేష్, ఎం కిషన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ తో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్లకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలు, బడుగు,బలహీన వర్గాల పార్టీ అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇపుడు అమలు చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. మాట నిలబెట్టుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీ వేస్తున్న అడుగులు చూస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదనీ, అందుకే కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు వీరబ్రహ్మం, సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరు పాల్గొన్నారు

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**రాజన్న సిరిసిల్ల తేదీ ,11, డిసెంబర్:** సిరిసిల్ల జిల్లా కేంద్రం లో తెలంగాణ గణిత ఫోరం ఆద్వర్యంలో జిల్లా స్థాయి గణిత పరీక్ష ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా విద్యాధికారి శ్రీ బొల్గం జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంచుకొని రాష్ట్ర స్థాయి లో కూడ సెలెక్ట్ అయి జిల్లా కు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరమ్ జిల్లా అద్యక్షులు డబ్బేడ హ్యాన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి బచ్చు అశోక్. ఉపాధ్యక్షులు పర్శ రాములు, గుగులోత రమేష్, తోట శ్రీనివాస్, సలహాదారులు శ్రీ తిరుమల మనోహర చారి, ఆకునూరి చంద్ర శేఖర్,శ్రీధర్, భాస్కర్,హరి కృష్ణ, ప్రకాష్, మరియు జిల్లా లోని అన్ని మండలాల భాద్యులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-మాచర్ల భారతి,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**



**సత్తుపల్లి డిసెంబర్ 11:** భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ ) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు ఈ నెల 18, 19 తేదీలలో సత్తుపల్లి పట్టణంలో జరుగుతున్నాయని, ఈ సభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి తాళ్లమడ గ్రామంలో సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ సమావేశం కాకాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ మహాసభలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని అన్నారు. జిల్లాలో నిర్వహించబోయే భవిష్యత్ ప్రజా ఉద్యమాలపై చర్చించి కార్యచరణను రూపొందించడం జరుగుతుందని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందరావు, ఎలగం కృష్ణ, రాములు, కొత్తపల్లి రఘు, హసావత్ కృష్ణ, ముత్తిని శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ, చార్ట్స్ పంపిణీ



**చేగుంట 11:**మెదక్ జిల్లా మసాయి పేట్ మండలం వెనుక తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల వెనుక తండా లోని పిల్లలకు హెచ్.టి.యం.ఎస్. మేనేజర్ ప్రవీణ్ కుమార్,జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ చేతుల మీదుగా నోట్ బుక్స్, స్టేషనరీ ఐటమ్స్, ఛార్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.

.ఈ కార్యక్రమంలో హెచ్.టి.యం.ఎస్. మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ఈ గిరిజన గ్రామ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు, అలాగే ప్రతి ఒక్కరూ బాగా చదువుకోని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు, అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పువ్వుల, బొకేలను, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లక్షలు ఖర్చు చేసి చదివించే ప్రైవేట్ పాఠశాలలోని పిల్లల్లో కూడా ఇటువంటి సృజనాత్మకత ఉండదని ఈ గిరిజన విద్యార్థులను చూస్తుంటే ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క ఏకలవ్యుని మాదిరిగా ఉన్నారని విద్యార్థులను అభినందించారు పాఠశాల , ఉపాధ్యాయులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల చదువుకునే మా పాఠశాలకు సహాయ సహకారాలు అందించిన జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనకయ్య,ఉపాధ్యాయురాలు జ్యోతి, కృతజ్ఞతలు తెలుపడం జరిగినది. మరియు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు మా పాఠశాలలో చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ హెచ్.టి.ఏం.ఎస్ మేనేజర్ ప్రవీణ్ కుమార్,జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రక్షా ఎ.ఎస్.ఓ చరణ్ కుమార్, జి.యం.ఆర్ హైవే సూపర్వైజర్ నిలేష్ కుమార్, సి.యం.ఆర్ హాస్పిటల్ కో ఆర్డినేటర్ రాజ్ నారాయణ, వైద్యులు సాయి శ్రీ, ప్రవీణ్ మరియు వాలంటీర్ పోచాలు, ప్రజలు పాల్గొనడం జరిగింది

# ఇప్ప ఉమారాణికి ఘన సన్మానం





**కొండపాక మండల్:**శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో గీత జయంతి మహోత్సవ కార్యక్రమం నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ గీత ఫౌండేషన్ %డ% శ్రీత్యాగరాయ గాన సభ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా తేజావత్ రాందాస్ నాయక్ వనపర్తి అడిషనల్ ఎస్పీ,శ్రీ దైవజ్ఞ శర్మ సరస్వతి ఉపాసకులు, గంటా మనోహర్ రెడ్డి విశిష్ట అతిథులుగా శ్రీరాచాల యుగంధర్ గౌడు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యోగేష్ ప్రభు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కారులు, యోషం దామోదరరావు రిక్లయింబింగ్ తెలంగాణ హెరిటేజ్,డా.ఆర్ చంద్ర ప్రకాష్ రెడ్డి గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షులు, సరోజినీ దేవి, శ్రీ మహేందర్ కుమార్, శ్రీ రాజగోపాల్ ఆచారి, పివిపి అంజనీ కుమారి, డా రాదా కుసుమ మొదలగు ప్రముఖులు పాల్గొన్నా ఈ కార్యక్రమంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కొండపాకమండల పరిధిలోని మర్పడగ జిల్లా పరిషత్ హై స్కూల్లో తెలుగు పండితురాలుగా పని చేస్తున్న ఇప్ప ఉమారాణి చేసిన కవిత గానాన్ని విన్న సభికులందరుమెచ్చుకున్నారు . ఈ సందర్భంగా ఉమారాణికి ఘనంగా శాలువాతో సన్మానించి ప్రశంషలు కురిపించారు సభలో పాల్గొన్న ప్రముఖులు

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోరా





**అల్లూరి జిల్లా,**అల్లూరి జిల్లా ఐఏఎస్ ఆఫీసర్ అక్రమ నిర్మాణాలపై కూల్చే చేయాలని హుకుంపేట రెవెన్యూ అధికారులకు ఆదేశించిన మౌనం పాటిస్తున్నారు.

హుకుంపేట లో దర్జాగాగిరిజనేతర నాన్ ట్రైబల్ మహిళ రాధ లక్ష్మిరెండంతస్థుల స్లాబ్ ఇల్లు నిర్మాణంఅల్లూరి జిల్లా హుకుంపేట ప్రజా ప్రతినిధి న్యూస్,హుకుంపేట మండల కేంద్రంలో, గిరిజనేతరులు విచ్చలవిడిగా, పీసా,1/70చట్టాల కు వ్యతిరేకంగా ఇల్లు,షాపులు నిర్మణం చేస్తున్నారు,తాజాగా రాధ లక్ష్మీ అనే గిరిజనేతర నాన్ ట్రైబల్ మహిళ సర్వే నంబర్ 34,ప్రభుత్వ గయ్యాలి భూమి లో రెండు, అంతస్థుల స్లాబ్ ఇల్లు కడుతున్నట్లు పిర్యాదు మేరకు ఐటీడీఏ పీఓ అభిషేక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ హుకుంపేట కు ఆగస్టు నెలలో వచ్చి,పరిశీలించి,వెంటనే కూల్చి వేయాలని ఆదేశాలు జారీ చేసిన,తహశీల్దార్, ఆర్ఐ ,వీ ఆర్ ఓ,మాములు తీసుకుని మరిచిపోయారు. మొన్ననేగిరిజన నిరుద్యోగి జన్ని ప్రశాంత్ చిన్న బడ్డి కొట్టు లో ఇంటర్నెట్ షాపు పెడితే,లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని ,ఆఘమేఘాల తొలిగించేలా రెవెన్యూశాఖ కు ఒత్తిడి చేసినహుకుంపేట సర్పంచ్ సమిడ పూర్ణిమా, వైసీపీ లీడర్,మాజీ జడ్పీటీసీ కొర్ర కాసులమ్మ, లకు గిరిజ నేతర నాన్ ట్రైబల్ మహిళ కడుతున్న బహుళ అంతస్థుల మేడ కళ్ళకు కనిపించడం లేదా అనీ స్థానిక గిరిజన,ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

## కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్11:** 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్‌ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది.

# జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు

- ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- -మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి
- -జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది
- -సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**/సిద్ధిపేట:** ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య జరుగుతున్న గొడవల గురించి కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. మోహన్ బాబుకు మానసిక స్థితి సరిగా లేనట్లు ఉందని అతని వెంటనే ఎర్రగడ్డలోని మానసిక రోగుల కేంద్రానికి పంపించాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లుగా బౌన్సర్లను పెట్టి ఒక భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహించ బోరని అన్నారు. జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన మోహన్ బాబు పై పోలీసులు సుమోటో కింద వెంటనే నాన్ బేయిలేబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరోసారి జర్నలిస్టులపై దాడి జరగకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుకు అండగా నిలబడుతుందని అన్నారు. మోహన్ బాబు జర్నలిస్టుపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ కార్యదర్శి గ్యదారీ మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాజుద్దీన్ ఫయాజ్ నజ్జు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జక్కాపూర్ గ్రామ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి**





**జక్కాపూర్,** నారాయణరావుపేట మండలం, జక్కాపూర్ గ్రామ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి గారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రంథాలయాలను పట్టించుకోలేదని, కానీ ప్రజా ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేసి, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ప్రజలకు అందుబాటులో తెస్తమన్నారు. జక్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం బాగున్నప్పటికి, దాని స్థానంలో 30 లక్షల రూపాయలతో అధునాతన వసతులతో కూడిన కొత్త గ్రంథాలయాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేయమని చెప్పడం జరిగింది. ప్రస్తుత గ్రంథలయనికి వారం రోజుల్లో పబ్లిక్ రిడింగ్ రూమ్ మంజూరు చేసి, ఇక్కడకు కావాల్సిన పుస్తకాలను, మాస పత్రికలను, దినపత్రికలను అలాగే ప్రస్తుతానికి కావలసిన మౌలిక వసతులను మంజూరు చేస్తామని అన్నారు.. అలాగే గ్రామాల్లో యువతరాన్ని చైతన్యవంతులను చేసేందుకు, వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామ గ్రంథాలయాలు విశేష కృషి చేస్తాయని కాబట్టి ప్రజలే మరింత ఉత్సాహంతో ముందుకు వచ్చి గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యార్థుల, నిరుద్యోగుల కోసం క్రమం తప్పకుండా సంవత్సరం పొడుగుతా ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించాలనే ఉద్దేశంతోటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జాబ్ క్యాలెండరు విడుదల చేయడం జరిగింది. నిరుద్యోగులకు కూడా ప్రభుత్వం మీద పూర్తి నమ్మకం ఏర్పడి అందరూ గ్రంథాలయాలకు అంకితం అవుతూ పూర్తిగా చదువు మీద దృష్టి సారించడం జరిగింది. వారందరికీ కూడా జిల్లా గ్రంధాలయాలు పట్టణ, గ్రామ గ్రంధాలయాలు మౌలిక వసతులను కల్పించి వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని, అందుకోసం గాను ఎక్కువ సంఖ్యలో పబ్లిక్ రీడింగ్ రూంలను అందుబాటులోకి తెస్తువంన్నారం... ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, డిసిసి ఉపాధ్యక్షుడు మంద పాండు, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, బిసి సెల్ నాయకులు తీగల భాస్కర్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బోయిని బాలయ్య, ఉపాధ్యక్షుడు మాట్ల రాజు, మైనారిటీ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, సీనియర్ నాయకులు అంబటి విట్టల్, చుంచు కనకయ్య, దాసరి శంకర్, దాకం కనకయ్య,బుచ్చెల్లి శ్రీశైలం, అలాగే గ్రామ కార్యదర్శి నరసింహా చారీ, కరొబారి దాసరి సంతోష్,

# మట్టి బిడ్డలం...మట్టిని కాపాడుకుందాం!

మట్టితో పోరాడితేనే విత్తనం మొక్కగా ఎదగగలదు. కానీ, సారం లేని మట్టిలో ఏ విత్తనమూ మొలకెత్తదు. మనిషి స్వార్థంతో చేసే కలుషిత కారకాల ద్వారా మట్టి సారం కోల్పోతోంది. భూసారాన్ని కాపాడుకోకుంటే భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలు తలెత్తవచ్చు. ఈ విషయాన్ని అర్థం చేసుకున్న బానోత్ వెన్నెల అనే గిరిజన అమ్మాయి 'సేవ్ సాయిల్' పేరుతో ఐదు వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రకు పూనుకుంది.

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని మారుమూల గిరిజన గ్రామపరిధిలోని సర్దాపూర్ తండాకు చెందిన బానోత్ వెన్నెల 60 రోజుల్లో 5 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సైకిల్ యాత్ర ద్వారా వేలాది మంది రైతులకు, ప్రజలకు 'మట్టి' పట్ల అవగాహన కల్పిస్తోంది. ఇప్పటికి దాదాపు రెండు వేల కిలోమీటర్లకు చేరువైంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల మీదుగా ఆమె సైకిల్ యాత్ర చేస్తోంది. మే1న కామారెడ్డి నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించిన వెన్నెల మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల మీదుగా వెళుతోంది. అన్ని ప్రాంతాల్లోనూ రైతులను, గ్రామ పెద్దలను కలిసి 'మట్టిని ఏ విధంగా కాపాడాలో, ఎందుకు కాపాడాలో' వివరించి, తిరిగి తన యాత్రను కొనసాగిస్తోంది.

**కలల అధిరోహణ:** వెన్నెల చిన్నతనంలోనే ఆమె తండ్రి మోహన్ చనిపోయాడు. తల్లి భూలి కూలి పనులు చేస్తూ పిల్లల్ని పోషిస్తోంది. వెన్నెలకు ఇద్దరు అన్నలు, ఒక అక్క. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసింది వెన్నెల. తల్లి కూలి పనికి వెళితే గానీ కుటుంబం నడవని పరిస్థితి. అలాంటి పేద కుటుంబంలో పుట్టిన వెన్నెలకు పెద్ద పెద్ద లక్ష్యాలున్నాయి. ఎన్ని కష్టాలైనా సరే వాటిని సాధించాలన్న పట్టుదలతో నిరంతరం సాధన చేస్తోంది. పర్వతారోహణ చేయాలన్నది ఆమె లక్ష్యం. ఇందుకోసం కొంతకాలం భువనగిరిలో రాక్ క్లైబింగ్ స్కూల్లో మౌంటెనీర్‌లో శిక్షణ కూడా తీసుకుంది. అయితే పేదరికం ఆమెకు శాపంగా మారింది. సోషల్‌మీడియాలో జగ్గీవాస్‌దేవ్ 'సేవ్ సాయిల్' కథనాలు విని స్ఫూర్తి పొందిన వెన్నెల భవిష్యత్తు భూసారాన్ని పెంచడానికి తన వంతుగా సమాజాన్ని జాగృతం చేయాలనుకుంది. రెండు నెలల పాటు ఒంటరిగా సైకిల్‌పై వెళ్లే యాత్రకు పూనుకుంది.

**తల్లి చెవి కమ్మలతో సైకిల్...:** ఒంటరి యాత్రకు తల్లిని ఒప్పించింది. కానీ, సైకిల్ కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేని పరిస్థితులు. తిరిగి తల్లినే బతిమాలుకుంది. తల్లి చెవి



కమ్మలు అమ్మి, ఆమె ఇచ్చిన డబ్బులతో సైకిల్ కొనుగోలు చేసింది. మే 1 న కామారెడ్డి నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించింది. ప్రస్తుతం కొత్తగూడెం భద్రాచలం జిల్లాలో యాత్ర కొనసాగుతోంది. 60 రోజుల్లో 5,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహించాలని లక్ష్యం పెట్టుకుంది. రాత్రిపూట ఉండాల్సిన పరిస్థితులు, యాత్రలో సమస్యల గురించి ప్రస్తావించినప్పుడు 'ఇప్పటి వరకు ఆరు గరల్స్ హాస్టల్‌లో రాత్రిళ్లు బస చేశాను. మిగతా చోట్ల. పోలీస్ స్టేషన్‌లలో ఉన్నాను. ఈ రోజు (రాత్రి) కూడా పోలీస్ స్టేషన్‌లో ఉన్నాను. స్థానికంగా ఉండే రాజకీయ నాయకులు కూడా సపోర్ట్ చేస్తున్నారు. 10 రోజులు యాత్ర పూర్తయ్యాక ఈషా ఫౌండేషన్ వాళు కలిశారు. ఒక అమ్మాయిగా ఇలాంటి సాహసమైన పనిని చేస్తున్నందుకు గర్వంగా ఉంది.

**రోజూ వంద కిలోమీటర్లు:** 'రోజుకు వంద కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తున్నాను. దారిలో రైతులు, గ్రామస్తులను కలుస్తున్నాను. భూసారం గురించి, వారు చేస్తున్న పంటల పనుల గురించి అడిగి తెలుసుకుంటున్నాను. చాలా వరకు భూమిలో సేంద్రీయత కేవలం 0.9 శాతం మాత్రమే ఉంది. ఇది ఇలాగే తగ్గితే భవిష్యత్తులో పంటల దిగుబడులకు, మనుషుల మనుగడకు పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే మేలుకోవాలి. 2050 నాటికి కనీసం 3 నుంచి 6 శాతం తిరిగి భూసారం పెంచాల్సిన అవసరం ఉంది. ఇందుకు సేంద్రీయ పద్ధతులను అవలంభించి భూసారాన్ని కాపాడాలి. లేదంటే ఇబ్బందులు తప్పవని దారిపొడవునా కలిసిన వారికల్లా వివరిస్తున్నాను' అని తెలిపింది వెన్నెల. నిన్నటితో దాదాపు రెండు వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర పూర్తయ్యింది. ఎక్కడా ఏ ఇబ్బందులూ లేవని, గ్రామస్తుల ఇళ్లలోనే వారి ఆహ్వానం మేరకు భోజనం సదుపాయం కూడా పొందుతున్నాను' అని తెలిపింది వెన్నెల.

***మట్టిబిడ్డగా మట్టి కోసం...***

***–బానోత్ వెన్నెల, సర్దాపూర్ తండా, కామారెడ్డి***

మాది పేద కుటుంబం. అమ్మే అన్నీ తానై మమ్మల్ని పెంచి పెద్ద చేస్తోంది. ఎవరెస్ట్ అధిరోహించాలన్నది నా లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే ఎన్నో అవరోధాలను అధిగమించాలి. అందుకే కొన్ని రోజులు శిక్షణ తీసుకున్నా. ఇప్పుడు భూ సారాన్ని కాపాడమంటూ సైకిల్ యాత్ర చేపట్టా. యాత్ర ద్వారా ఎంతో మంది చైతన్యం అవుతున్నారు. మట్టి బిడ్డగా మట్టికోసం చేస్తున్న ఈ యాత్ర సక్సస్ అవుతుంది. దీని తరువాత కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలి. ఆ తర్వాత పర్వతారోహణ మీద దృష్టి పెడతా.

# టూర్‌లకు డిమాండ్..

## హైదరాబాద్ నుంచి పారిస్, లండన్, స్విట్జర్లాండ్‌కు

## ఒక్క టూర్‌లోనే ప్రధాన నగరాల పర్యటన

**హైదరాబాద్:** వేసవి టూర్‌లకు డిమాండ్ పెరిగింది. సాధారణంగా వేసవి సెలవుల్లో దుబాయ్, శ్రీలంక, థాయ్‌లాండ్ వంటి దేశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపే నగరవాసులు ఈ ఏడాది యూరప్‌కు ఎక్కువగా తరలి వెళ్తున్నారు. గత రెండు నెలలుగా హైదరాబాద్ నుంచి యూరప్ దేశాలకు వెళ్తున్న పర్యాటకుల సంఖ్య పెరిగినట్లు పర్యాటక సంస్థల నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రెండేళ్లుగా కోవిడ్ కారణంగా నిలిచిపోయిన అంతర్జాతీయ రాకపోకలు ఈ సారి గణనీయంగా పెరిగాయి. హైదరాబాద్ నుంచి పలు దేశాలకు నేరుగా విమాన సర్వీసులు అందుబాటులోకి రావడంతో నగరవాసులకు ఊరట లభించింది. వివిధ దేశాలకు వెళ్లే పర్యాటకుల రద్దీ పెరగడంతో టూర్ ఆపరేటర్లు, పర్యాటకసంస్థలు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి లండన్‌కు వెళ్తున్న పర్యాటకులు అక్కడి నుంచి పారిస్, స్విట్జర్లాండ్, వెనీస్, ఆస్ట్రియా, ఇటలీ, జర్మనీ, తదితర దేశాలను సందర్శిస్తున్నారు. ఒకే పాస్‌పోర్టుపైన ఎక్కువ దేశాల్లో పర్యటించేందుకు అవకాశం లభించడం వల్ల కూడా నగరవాసులు యూరప్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు. అద్భుతమైన పర్యాటక నగరంగా పేరొందిన పారిస్‌కు ఈ ఏడాది అనూహ్యమైన డిమాండ్ ఉన్నట్లు టూర్ ఆపరేట్లు చెబుతున్నారు. మరోవైపు ఇటలీలోని పురాతన నగరాలు, చారిత్రక కట్టడాలను సందర్శించే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. 'పర్యాటకుల డిమాండ్ పెరగడంతో వీసాలు లభించడం కూడా కష్టంగా మారింది. కనీసం నెల రోజులు ముందే స్లాట్ బుక్ చేసుకొవలసి వస్తుంది.' అని ప్రముఖ సంస్థకు చెందిన నిర్వాహకులు ఒకరు తెలిపారు.

**చార్జీలకు రెక్కలు...** రెండేళ్ల నష్టాలను పూడ్చుకొనేందుకు ఎయిర్‌లైన్స్ బారులు తీరాయి. కోవిడ్ నిబంధనల సడలింపుతో మొదట పరిమితంగా సర్వీసులను ఏర్పాటు చేసిన సంస్థలు క్రమంగా వివిధ ప్రాంతాల నుంచి విమాన సర్వీసులను పెంచాయి. ప్రయాణికుల రద్దీ పెరగడంతో




విమాన చార్జీలకు సైతం రెక్కలొచ్చాయి. యూరప్ దేశాలకు సర్వీసులను నడుపుతున్న పలు ఎయిర్‌లైన్స్ 20 శాతం నుంచి 22 శాతం వరకు చార్జీలు పెంచాయి. అలాగే హొటళ్లు, స్థానిక రవాణా చార్జీలు కూడా కోవిడ్ అనంతరం పెరిగాయి. దీంతో నగరానికి చెందిన టూర్ ఆపరేటర్లు సైతం ప్యాకేజీ చార్జీలను అమాంతంగా పెంచారు. గతంలో రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ప్యాకేజీ ఉంటే ఇప్పుడు ఏకంగా రూ.1.5 లక్షల వరకు పెరిగింది. కోవిడ్ అనంతరం అన్ని ధరలు పెరగడమే ఇందుకు కారణమని ప్రముఖ పర్యాటక సంస్థ నిర్వాహకులు అన్సారీ పేర్కొన్నారు.

***నకిలీ ఏజెంట్‌లను నమ్మొద్దు –వాల్మీకి హరికిషన్, ప్రముఖ టూర్ ఆపరేటర్***

టూర్ ప్యాకేజీల ఎంపిక సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆన్‌లైన్‌లో కనిపించే ప్యాకేజీలను నమ్మరాదు. తెలిసిన సంస్థల వద్దకు స్వయంగా వెళ్లి అన్ని వివరాలు తెలుసుకొని సంతృప్తి చెందిన తరువాత మాత్రమే ప్యాకేజీలు బుక్ చేసుకోవాలి.

## విటమిన్ 'సి' లోపిస్తే అంతే సంగతులు..

మన ఆరోగ్యానికి విటమిన్ 'సి' తగిన మోతాదులో అందడం చాలా ముఖ్యం. ఎముకల అభివృద్ధికి, రక్త నాళాల పనితీరుకు, గాయాలు త్వరగా నయం కావడానికి... విటమిన్ సి అత్యవసరం. ఇది లోపిస్తే అనేక వ్యాధులు శరీరంపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉంటాయి.



1. స్కర్వీ: విటమిన్ సి లోపం వల్ల కలిగే వ్యాధి ఇది. ఆహారం ద్వారా తగినంత సి విటమిన్ అందనప్పుడు స్కర్వీ లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. పంటి చిగుళ్ల నుంచి రక్తస్రావం కావడం, గాయాల నుంచి రక్తం కారడం, అలసటగా అనిపించడం, దద్దుర్లు రావడం, నీరసంగా అనిపించడం వంటివన్నీ స్కర్వీ వ్యాధి లక్షణాలు. మొదట్లో అలసటగా అనిపించడం, ఆకలి లేకపోవడం, ప్రతి దానికి చిరాకు పడడం, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.
2. హైపర్ థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంధి అధికంగా హార్మోన్లను స్రవించడాన్ని హైపర్ థైరాయిడిజం అంటారు. థైరాయిడ్ గ్రంధి ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్ సి అవసరం. లేకుంటే బరువు హఠాత్తుగా తగ్గడం, గుండె కొట్టుకోవడంతో తేడా, విపరీతమైన ఆకలి, భయం, వణుకు, మహిళల్లో రుతుక్రమంలో మార్పులు వంటి లక్షణాలు కలుగుతాయి.
3. రక్తహీనత: శరీరం ఇనుమును శోషించుకోవడానికి విటమిన్ సి సాయపడుతుంది. తగిన స్థాయిలో ఈ విటమిన్ అందకపోతే ఐరన్ శోషణ తగ్గి రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. దీని వల్ల బరువు తగ్గడం, ముఖం పాలిపోయినట్టు అవడం, శ్వాస ఆడకపోవడం వంటి ఆరోగ్య లక్షణాలు కనిపిస్తాయి.
4. చర్మ సమస్యలు: విటమిన్ సిలో యాంటీఆక్సడెంట్ లక్షణాలు అధికంగా ఉంటాయి. చర్మానికి బిగుతును, సాగే గుణాన్ని ఇచ్చే కొల్లాజెన్ ఉత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. దీని లోపం వల్ల చర్మంపై దద్దుర్లు, మచ్చలు, రక్తస్రావం వంటివి కలుగుతాయి.

–విటమిన్ సి లోపం తలెత్తకుండా ఉండాలంటే రోజు వారీ ఆహారంలో కొన్ని రకాల పదార్థాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలి.

–నారింజలు, నిమ్మ రసాలు తాగుతూ ఉండాలి.

–బంగాళాదుంపలు, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, క్యాప్సికమ్, బొప్పాయి, జామ, కివీలు, పైనాపిల్, టమోటాలు, పచ్చిబఠాణీలను మీ ఆహార మెనూలో చేర్చుకోవాలి.

–విటమిన్ సి టాబ్లెట్లను వైద్యుల సలహా మేరకే ఉపయోగించాలి

# బొంగులో ఉప్పు.. ధరలో టాప్పు

కేజీ ఉప్పు రేటు ఎంతుంటుంది? మహా అయితే రూ.20 నుంచి రూ.30 మధ్య ఉంటుంది. హిమాలయన్ పింక్ సాల్ట్ అయితే రూ.100 నుంచి రూ.150 వరకు ఉంటుంది. అంతేకానీ కేవలం పావుకిలో ఉప్పుకు ఎక్కడైనా రూ.7,500 ఉంటుందా.. అంటే కొరియన్ స్టైల్‌లో తయారు చేసే ఉప్పుకు ఉంటుంది మరి. ఈ రకం ఉప్పు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది కూడా. మున్ముందు పావుకిలో రూ. 10 వేలైనా ఆశ్చర్యపోనక్కర్లేదు. అంతలా ఏముంది ఆ ఉప్పులో అనుకుంటున్నారు కదా. అయితే దాని పుట్టుపూర్వోత్తరాలు, తయారీ, ఉపయోగాల గురించి తెలుసుకోవాల్సిందే.

***800 డిగ్రీల ఉష్ణోగ్రతలో కాల్చి...:*** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఈ ఉప్పు పేరు బాంబూ (వెదురు) సాల్ట్. దీన్నే పర్పుల్ సాల్ట్ అని కూడా అంటారు. కొరియన్ సంప్రదాయంలో ఎక్కువగా వాడతారు. వారి వంటల్లో, ఔషధాల్లో, చికిత్స విధానాల్లో వందల ఏళ్ల నుంచి ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోని మిగతా ఉప్పులతో పోలిస్తే దీనిలో ప్రత్యేకత ఏముంది? అంటే.. తయారీ విధానమే. సముద్రపు ఉప్పును వెదురు బొంగుల్లో వేసి దాన్ని సిరామిక్ రకం బంకమన్నుతో మూసేస్తారు. తర్వాత ఆ బొంగును అత్యధికంగా 800 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద కాలుస్తారు. దీంతో బొంగులోని ఖనిజ లవణాలు, బొంగు నుంచి వచ్చే నూనె ఉప్పులో కలిసిపోతాయి. దాదాపు 14 నుంచి 15 గంటలు కాలిస్తే బొంగు మొత్తం కాలిపోయి కేవలం ఉప్పు ముద్ద మిగులుతుంది. దీన్ని మళ్లీ పొడి చేసి మళ్లీ బొంగులో నింపి కాలుస్తారు. ఇలా అనేకసార్లు బొంగును కాల్చడంతో ఉప్పు రంగు కూడా మారిపోతుంది. గట్టిగా రాయిలా తయారవుతుంది. తర్వాత ఈ ఉప్పును బయటకు తీసి పొడిలా చేసి అమ్ముతారు.

***తయారీకి 40 నుంచి 45 రోజులు:***

బొంగులో ఉప్పు నింపడం దగ్గర్నుంచి ఉప్పు తయారయ్యాక తీసి పొడి చేయడం వరకు అంతా మనుషులు చేస్తారు. అందుకే రేటు ఎక్కువుంటుంది. ఈ ఉప్పు వాడితే రోగనిరోధక శక్తి, ఆరోగ్యం బాగుంటుంది కాబట్టి డిమాండ్ విపరీతంగా ఉంటుంది. గతంలో రెండు, మూడుసార్లు వెదురు బొంగుల్లో కాల్చి ఉప్పును తయారు చేసేవారు. అయితే 20వ శతాబ్దం నుంచి తొమ్మిదిసార్లు కాలుస్తున్నారు. ఎక్కువసార్లు బొంగులో కాల్చడం వల్ల వెదురులోని



మంచి గుణాలన్నీ ఉప్పుకు చేరతాయని, పైగా మలినాలన్నీ తొలగిపోయి అత్యంత నాణ్యమైన ఉప్పు వస్తుందని తెలుసుకున్నారు. అందుకే ప్రస్తుతం తొమ్మిదిసార్లు 800 డిగ్రీల నుంచి 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతలో బొంగులో ఉప్పును కాలుస్తున్నారు. చివరగా 9వ సారి 1,000 డిగ్రీల వేడిలో కాలుస్తున్నారు. ఈ రకం ఉప్పు తయారీకి దాదాపు 40 నుంచి 45 రోజులు పడుతుంది.

**ఎన్నెన్నో ఉపయోగాలు**

వెదురు ఉప్పును వాడితే జీర్ణక్రియ బాగా జరుగుతుందని, చర్మం మెరుగవుతుందని, కడుపులో మంటను తగ్గిస్తుందని, కేన్సర్ రాకుండా అడ్డుకుంటుందని చెబుతున్నారు. సాధారణ ఉప్పుతో పోలిస్తే వెదురు ఉప్పులో ఇనుము, పొటాషియం, కాల్షియం ఎక్కువగా ఉంటాయని పరిశోధనల్లో తేలింది. దీంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీవక్రియ మెరుగవుతుంది.

# మునగను పొడి చేసి అమ్ముతూ.. లాభాలు గడిస్తున్న దీపిక!



**తల్లిదండ్రులు చెప్పేమాటలను పెడ చెవిన పెట్టే వారు కొందరైతే, తమ పేరెంట్స్ పడుతోన్న కష్టాలు, వారి ఆలోచనలను మనసుపెట్టి అర్థం చేసుకుని గౌరవించేవారు మరికొందరు. ఈ కోవకు చెందిన అమ్మాయే దీపిక రవి. ఓ రైతు కడుపున పుట్టిన దీపిక రైతుల కష్టాలను చాలా దగ్గర నుంచి చూసింది.**

సామాన్య రైతు ఏం కోరుకుంటాడో తన తండ్రి మాటల ద్వారా తెలుసుకుని ఏకంగా ఓ స్టార్టప్‌ను ప్రారంభించింది. ఈ స్టార్టప్ ద్వారా మునగ ఆకు, ములక్కాడలతో వివిధ రకాల ఆహార ఉత్పత్తులు, బ్యూటీ ప్రోడక్ట్స్ తయారు చేసి విక్రయిస్తూ, తనతోపాటు రైతులకు ఉపాధి కల్పిస్తోంది. తమిళనాడులోని కరూర్ జిల్లా కరూర్ గ్రామంలో పుట్టిపెరిగింది 26 ఏళ్ల దీపిక రవి. చదువురీత్యా పట్నం వెళ్లినప్పటికి సెలవుల్లో గ్రామంలో ఉన్న ఇంటికి తప్పకుండా వచ్చేది. తండ్రితోపాటు పొలాల్లో తిరుగుతూ వ్యవసాయం ఎలా చేస్తారు, రైతులు ఎదుర్కొనే సమస్యలు, పంట.. పొలం నుంచి మార్కెట్‌కు చేరేనాటికి రైతుకు ఏ మాత్రం లాభం వస్తుందో తండ్రి మాటల ద్వారా క్షుణ్ణంగా తెలుసుకునేది. ఎండనకా వాననకా శ్రమటోడ్చి కష్టపడితే దళారులకు తప్ప రైతులకు మిగిలేది ఏమిలేదని అర్థమైంది దీపికకు. అంతేగాకుండా పంటలన్నీ రసాయన ఎరువులతో పండించడం వల్ల, స్వచ్ఛమైన ఆహారానికి బదులు రసాయనాలు తినాల్సి వస్తోందని గ్రహించింది. అప్పటినుంచి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి, వాటిని లాభసాటిగా మార్కెట్‌లో ఎలా విక్రయించాలో పరిశోధించడం మొదలు పెట్టింది. సూపర్ ఫుడ్ మొరింగా... ఒక పక్క లాభసాటి పంటల గురించి ఆలోచిస్తూనే ఎమ్ఎస్సీ పూర్తిచేసిన దీపిక తన పరిశోధనలో... "మునగ (మొరింగా)లో శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధి గా ఉంటాయి. ఇవి ఎంతో ఆరోగ్యకరమని తన అవ్వతాతల మాటలు, కొన్ని శాస్త్రీయ ఆధారాల ద్వారా తెలుసుకుంది. ఇదే సమయంలో తన పొలంతోపాటు, చుట్టుపక్కల పొలాల్లో పండిస్తోన్న మునగ పంటకు సరైన ధర లేకపోవడంవల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడాన్ని చూసింది. వెంటనే మునగను పొడి చేసి అమ్మితే ఎలా ఉంటుందన్న ఆలోచనతో 2017లో మునగాకుతో రెండు రకాల పొడులు తయారు చేసి విక్రయించడం మొదలు పెట్టింది.

***ద గుడ్ లీఫ్...*** రెండు ఉత్పత్తులకు మంచి స్పందన లభించడంతో మరుసటి ఏడాది తండ్రి రవి వేలుసామితో కలిసి 'ద గుడ్ లీఫ్' పేరిట స్టార్టప్‌ను ప్రారంభించింది. గ్రామంలోని చుట్టుపక్కల రైతులతో సేంద్రియ పద్ధతిలో మునగను పండించి, వారి దగ్గరే మునగ ఆకు, మునక్కాడలను కొనుగోలు చేయడం ప్రారంభించింది. ఈ రెండింటితో రైస్‌మిక్స్, చట్నీ పొడి, ములగ టీ, ములగ క్యాప్స్యూల్స్, ములగ ఫేస్‌ప్యాక్స్, ఫేస్ స్క్రబ్స్, సబ్బులు, చర్మసంరక్షణ ఉత్పత్తులేగాక, ములగ హెయిర్ ఆయిల్, హెయిర్‌సిరమ్ వంటివాటిని కూడా తయారు చేసి విక్రయిస్తోంది. దీపిక తల్లిదండ్రులతోపాటు మరో పదిమంది ఉద్యోగులు స్టార్టప్‌లో పనిచేస్తున్నారు. ఒక్క కరూర్‌లోనే గాక దిండిగల్, తేని వేలూర్ వంటి చుట్టుపక్కల ప్రాంతాల్లోని 200కుపైగా రైతుల నుంచి ములగ పంటను సేకరించి, రైతులకు మంచి ఆదాయాన్ని ఇస్తోంది. సేంద్రియ పద్ధతిలో పండిన మునగతో ఉత్పత్తులు తయారు చేయడం వల్ల గుడ్ లీఫ్‌కు కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో మరిన్ని ఉత్పత్తులను మార్కెట్లోకి తెచ్చేందుకు దీపిక ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గుడ్ లీఫ్ ద్వారా తన తండ్రితోపాటు ఇతర రైతుల జీవితాల్లో లాభాలు పండిస్తూ, నేటి యువతరానికి ప్రేరణగా నిలుస్తోంది దీపిక.

"ఇప్పుడున్న తీరికలేని జీవన శైలిలో పోషకాహారం తీసుకోవడం కష్టం. అందువల్ల మేము అందించే ఉత్పత్తులు కస్టమర్ల శ్రమను తగ్గించి ఆరోగ్యాన్నీ పెంపొందించేవిగా ఉండడంతో మా ప్రోడక్ట్స్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. భవిష్యత్‌లో మరిన్ని నాణ్యమైన ఉత్పత్తులను తీసుకొా చ్చేందుకు కృషిచేస్తున్నాను". **– దీపిక రవి**

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నడక, సైక్లింగ్, నీళ్లలో ఏరోబిక్స్ చేస్తున్నారా..

## ఇది మీ కోసమే!



ఆర్థరైటిస్ రోగులకు ఎముకల బలం కోసం స్మార్ట్ పద్ధతి!

ఎస్ అంటే 'స్టార్ట్ స్లో అండ్ గో స్లో : ఆర్థరైటిస్‌తో బాధపడేవారు డాక్టర్లు సూచించిన విధంగా తమకు అనువైన తేలికపాటి వ్యాయామాల్ని ప్రారంభించాలి. అతి మెల్లిగా మొదలు పెట్టి.. క్రమంగా పెంచుకుంటూ పోవాలి.

ఎమ్ అంటే మాడిఫై యువర్ యాక్టివిటీ వెన్ ఆర్థరైటిస్ సింప్టమ్స్ ఇంక్రీజ్ : ఆర్థరైటిస్ లక్షణాల్లో ప్రధానమైనది కీళ్లనొప్పి. ఇది తరచూ వస్తూ పోతూ ఉంటుంది. నొప్పి వచ్చి, అది తీవ్రమైనప్పుడు బాధితులు చేసే ఆ వ్యాయామరీతులను వారి లక్షణాలకు తగ్గట్లుగా మార్చుకోవాలి. ఉదాహరణకు తీవ్రత పెరిగినప్పుడు వ్యాయామం చేసే వ్యవధినీ, వ్యాయామ తీవ్రతనూ తగ్గించుకోవాలి. దీనివల్ల నొప్పి మరింతగా పెరగకుండా చూసుకోవచ్చు.

ఏ అంటే ఏక్టివిటీస్ షుడ్ బి జాయింట్ ఫ్రెండ్లీ: బాధితుల వ్యాయామాలు వారి కీళ్లకూ, కండరాలకు మరింత మేలు చేసేలా ఉండాలి. ఉదాహరణకు వ్యాయామాల్లోని తేలికపాటివి... అంటే నడక, సైక్లింగ్, నీళ్లలో చేసేవి బాధితులకు శ్రమ ఎక్కువగా కలిగించవు. పైగా అవన్నీ చాలావరకు స్వాభావికమైనవే. నీళ్లలో వ్యాయామాలు చేయడం వల్ల కీళ్లపై పడే శరీర బరువు బాగా తగ్గుతుంది. అందువల్ల నీళ్లలో ఏరోబిక్స్ కీళ్లకు మేలు చేసేవిగా (జాయింట్ ఫ్రెండ్లీ)గా ఉంటాయన్నమాట.

ఆర్ అంటే రికగ్నైజ్ సేఫ్ ప్లేసెస్ అండ్ వేస్ టు బి యాక్టివ్: ఆర్థరైటిస్ ఉన్నవారిలో ఎముకలు పెళుసుబారి ఉంటాయి. అందుకే అవి చిన్నపాటి శ్రమకు కూడా విరిగే అవకాశాలు ఎక్కువ. అందుకే వ్యాయామం చేయడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవడం కూడా అవసరమే. ఉదాహరణకు పార్క్‌లో నడుస్తున్నప్పుడు... అక్కడి వాకింగ్ ట్రాక్ పగుళ్లు లేకుండా, స్లిప్ అవ్వడానికి అవకాశం లేకుండా సురక్షితంగా ఉండటం అవసరం.

అలాగే చుట్టుపక్కల పెద్ద బండరాళ్లు ఉన్న ప్రదేశమైతే.. పొరబాటున పడిపోతే తలకు బలమైన గాయాలయ్యే అవకాశం ఎక్కువ. అలాంటివేవీ లేని సమతల ప్రదేశంలోనే వ్యాయామం చేయాలి. ఒకవేళ కాస్తంత సాయం సమయంలో చీకటిపడ్డప్పుడు వాకింగ్ చేస్తుంటే, అక్కడ తగినంత లైట్ల వెలుతురు ఉండేలా చూసుకోవాలి.

టీ అంటే టాక్ టు హెల్త్ ప్రొఫెషనల్ : చిన్నవయసు ఆరోగ్యవంతులు కాకుండా... మరెవరు(అంటే కీళ్లనొప్పులు, గుండెజబ్బులు... వంటివి ఉన్నవారు) వ్యాయామాలు ప్రారంభించినా... ముందుగా ఓసారి వ్యాయామ నిపుణుడితోపాటు డాక్టర్ (లైఫ్‌స్టైల్ నిపుణులు లేదా ఆర్థో / గుండె / ఫిజీషియన్)ను సంప్రదించి, తమకు తగిన వ్యాయామాలేమిటో తెలుసుకోవాలి. మరీ ముఖ్యంగా దీర్ఘకాలిక (క్రానిక్) వ్యాధులతో బాధపడేవారు ఎలాంటి వ్యాయామాలు చేయాలో నిపుణులు మాత్రమే సూచిస్తారు.

## పిల్లలు కాయగూరలు, పండ్లు తినడం లేదా? నూడుల్స్ ఇష్టమా.. అయితే..



చిన్న పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అన్ని పోషకాలు ఉండే సమతులాహారం అవసరం. చాలా మంది పిల్లలు అన్నం తినకుండా మారాం చేస్తూ ఉంటారు. ఇలాంటప్పుడు తల్లిదండ్రులు కొన్ని చిన్నపాటి జాగ్రత్తలతో వారు తినేలా చేయవచ్చు. ఆకుకూరలు, కాయగూరలు తినడం ఇష్టం లేదనే పిల్లలకు కూరగాయలన్నీ కలగలిపి చేసే... గ్రిల్డ్ వెజిటెబుల్ శాండ్‌విచ్, వెజిటెబుల్ ఆమ్లెట్ లాంటివి తయారు చేసి ఇవ్వవచ్చు. నూడుల్స్ ఇష్టంగా తినేట్లయితే... అన్ని రకాల కూరల ముక్కలను దాంతో కలిపి వండి ఇవ్వవచ్చు. అన్నంతో లేక నూడుల్స్‌తో గుడ్డు/ఆకుకూరలు/కాయగూరలు కలగలిపి వెజ్‌ఫ్రైడ్ రైస్ /ఫ్రైడ్‌నూడుల్స్‌లా కూడా తయారు చేసి తినిపించవచ్చు. మాంసాహారం తినేవారు, చికెన్, మటన్, చేపల కూరలు పెట్టవచ్చు. సాధారణంగా పిల్లలు అవి ఇష్టంగానే తింటారు.

అలాగే లెగ్యూమ్స్ (దాల్స్), బాదాం, జీడిపప్పు, వాల్‌నట్ వంటి నట్స్ ఇవ్వాలి. వాటిలో ప్రోటీన్స్, విటమిన్స్ ఎక్కువగా ఉన్నందున వారికి అవసరమైన అన్ని పోషకాలూ లభిస్తాయి. పండ్లు తినని పిల్లలకు వాటిని ముక్కలు గా కోసి కస్టర్డ్‌తో/ఐస్‌క్రీమ్‌తో కలిపి ఇవ్వడం, ఫ్రూట్ సలాడ్స్ రూపంలో అందించడం లేదా జ్యూస్‌గా తీసి ఇవ్వవచ్చు. పండ్లు తినని పిల్లలు కూడా పండ్ల రసాలను ఇష్టం గా తాగుతారు. ఇక పిల్లలు పాలు తాగకపోతే వారికి మిల్క్‌షేక్ తయారు చేసి ఇవ్వవచ్చు.

## రోజూ పిస్తా పప్పు తింటున్నారా.. అయితే అందులోని విటమిన్ బీ6 వల్ల..

పిస్తా పప్పు.. చూడగానే నోరూరిపోతుంది! చటుక్కున రెండు పప్పులు తీసుకుని నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. చాలా మంది రోజూవారీ డైట్‌లో తప్పక దర్శనమిస్తుంది ఈ పిస్తా. ఈ అలవాటు మంచిదే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి.. పిస్తా కేవలం రుచికి మాత్రమే కాదు... మంచి బలవర్ధకమైన ఆహారం కూడా.

కొంచెం తిన్నా చాలు కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. అదే సమయంలో మనకు కావాల్సిన శక్తి లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సాగవుతోన్న ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌లో పిస్తా కూడా ఒకటి. మరో విషయం.. పిస్తా, కాజూ ఒకే జాతికి చెందినవి.

- పిస్తా పప్పులో ఉండే పోషకాలు:
- పిస్తా పప్పులో ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు ఉంటాయి.
- పిస్తాలో పీచు పదార్థాలు, మాంసకృత్తులు కూడా ఎక్కువే.
- ఇక పిస్తాలో లభించే విటమిన్లు.... విటమిన్ బి6, సి, ఇ.
- పిస్తాలో పొటాషియం చాలా ఎక్కువ.
- ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్ క్యాల్షియం లాంటి ఖనిజ లవణాలు కూడా మెండుగా ఉంటాయి.
- ఇతర డ్రై ఫ్రూట్స్‌తో పోలిస్తే... పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి.

సాధారణంగా ఒక ఔన్సు అంటే (28 గ్రాములు) సుమారు 49 పిస్తా పప్పుల్లో ఉంటే పోషకాలు..



కాలరీలు: 159
కార్బోహైడ్రేట్లు: 8 గ్రా.
ఫైబర్: 3 గ్రా.
ప్రొటిన్: 6 గ్రా.
ఫ్యాట్: 13 గ్రా.(90 శాతం అనుశాటురేటెడ్ ఫ్యాట్స్)
పొటాషియం: 6 శాతం
ఫాస్ఫరస్: 11 శాతం
విటమిన్ బీ6: 28 శాతం
థయామిన్: 21 శాతం
మెగ్నీషియం: 15 శాతం.

పిస్తా తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

- డ్రై ఫ్రూట్స్ అన్నింట్లోకెల్లా పిస్తాలో క్యాలరీలు ఎక్కువ.

ఇందులోని విటమిన్ బి6 ప్రొటీన్లను జీర్ణం చేసుకోవడంలో బాగా ఉపయోగపడుతుంది.

- రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ పిస్తా బాగా పనిచేస్తుంది.
- రక్తపోటును అదుపులో ఉంచుతుంది.
- ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాన్సర్ ముప్పును తగ్గిస్తాయి.
- పిస్తాలోని అధిక ఫైబర్, ప్రొటిన్ కారణంగా కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగడంతో పాటు తక్షణ శక్తి లభిస్తుంది. దీంతో తక్కువగా తినడం.. తద్వారా బరువు తగ్గడంలోనూ ఇది ఉపయోగపడుతుంది.
- ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విటమిన్ బి6 అధికంగా లభించే ఆహారపదార్థాల్లో పిస్తా ముందు వరుసలో ఉంటుంది. కాబట్టి పిస్తా తినడం వల్ల ఒత్తిడిని అధిగమించవచ్చు.
- ఆరోగ్యానికి మేలు చేసే బాక్టీరియాను పెంపొందిస్తుంది.
- ఇందులో ఉండేది ఎక్కువగా ఆరోగ్యకరమైన కొవ్వే కాబట్టి డైట్‌లో పిస్తాను చేర్చుకోవచ్చు.





## వంకాయ కూర ఎక్కువగా తింటున్నారా.. అయితే అందులోని విటమిన్ కె, బీటా కెరోటిన్ వల్ల



ఆహా ఏమి రుచి అనరా మైమరచి.. రోజూ తిన్నా మరీ మోజే తీరనిదీ.. తాజా కూరలలో రాజా ఎవరండీ... ఇంకా చెప్పాలా వంకాయేనండీ.. అవును నిజమే.. మహానుభావులు సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు చెప్పినట్లు కూరగాయలలో వంకాయ నిజంగా కింగే! తెలుగువారి మెనూలో కచ్చితంగా ఉండే కూరగాయ ఇది.



వంకాయలో ఉండే పోషకాలు:
వంకాయల్లో స్వల్పంగా పిండి పదార్థాలు ఉంటాయి.
చక్కెర, పీచు పదార్థాలు పుష్కలం.
ఇక విటమిన్ల విషయానికొస్తే... విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ కె వంటివి ఉంటాయి.
క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజ లవణాలు వంకాయలో ఉంటాయి.
యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ.
కేలరీలు తక్కువ.
వంకాయ కూర తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:
వంకాయలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
జీర్ణకోశాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడతాయి.
ఫలితంగా స్థూలకాయాన్ని, గుండెజబ్బులు, రక్తపోటు ముప్పును నివారిస్తాయి.
వంకాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ 15. కాబట్టి ఇది డయాబెటిస్ పేషంట్లకు మంచిది.
అంతేకాదు వంకాయలో క్యాలరీలు తక్కువ, పోషకాలు ఎక్కువ ఉంటాయి.
కొవ్వు శాతం తక్కువ.. నీరు ఎక్కువగా ఉంటుంది.
కాబట్టి టైప్ 2 మధుమేహ రోగులు, డైట్ కంట్రోల్ చేస్తోన్న స్థూలకాయులు దీనిని తరచూ తినడం మంచిది.
అదే విధంగా వంకాయ హైబీపీని అదుపు చేస్తుంది.
రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను వంకాయలు తగ్గిస్తాయి.
న్యాసునిన్ క్లోరోజెనిక్ రూపంలో ఉండే ఫైటో న్యూట్రియెంట్లు వంకాయలో పుష్కలంగా ఉంటాయి. తద్వారా ఇవి పలు రకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడగలుగుతాయి.
ఫోలేట్, మెగ్నీషియం, పొటాసియం, విటమిన్ బీ1, బీ6, విటమిన్ కె బీటా కెరోటిన్ వంటివి గుండెవ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి.
ఉబ్బసాన్ని తగ్గించడంలో కూడా వంకాయ ఎంతో ఉపయోగపడుతుంది.
గమనిక: ఆర్థరైటిస్ ఉన్నవారు తింటే కొన్నిసార్లు కీళ్లనొప్పులు ఎక్కువయ్యే అవకాశం ఉంది. కాబట్టి వాళ్లు కొంచెం తక్కువ తీసుకోవడం మంచిది.

## మీరు వాట్సాప్ గ్రూప్ అడ్మినా..! ఇతరుల మెసేజ్‌లను డిలీట్..!



వాట్సాప్ ఫీచర్ ట్రాకర్ ప్రకారం..వాట్సాప్ గ్రూప్‌లోని సదరు యూజర్ షేర్ చేసిన సందేశాలను తొలగించడానికి గ్రూప్ అడ్మిన్‌లను అనుమతించే ఫీచర్‌పై వాట్సాప్ పని చేస్తోందని నివేదించింది. ఇలాంటి మోడరేషన్ పీచర్ టెలిగ్రాం యాప్‌లో అందుబాటులో కలదు. ఈ ఫీచర్‌కు సంబంధించిన విషయాలను వాట్సాప్ ఇంకా పూర్తిగా వెల్లడించలేదు. ఈ ఫీచర్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ బీటా వెర్షన్‌లలో వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

వాట్సాప్ ఫీచర్ ట్రాకర్ షేర్ చేసిన స్క్రీన్ షాట్ ప్రకారం ...గ్రూప్స్‌లోని సదరు యూజరు పంపిన సందేశాలను అడ్మిన్స్ డిలీట్ చేసే ఫీచర్‌ను ట్విటర్‌లో షేర్ చేసింది. సదరు యూజర్ పంపిన మెసేజ్‌ను గ్రూప్ అడ్మిన్స్ డిలీట్ చేశారనే విషయాన్ని గ్రూప్ సభ్యులకు తెలియజేస్తుందని పేర్కొంది. ప్రస్తుతానికి, గ్రూప్ అడ్మిన్‌లు గ్రూప్‌లోని పాత మెసేజ్‌లను తొలగించగలరా లేదా అనే దానిపై ఎటువంటి సమాచారం లేదు. వినియోగదారులు ప్రస్తుతం వారి స్వంత సందేశాలను పర్సనల్ చాట్‌లో లేదా గ్రూప్స్‌లో ఒక గంట, ఎనిమిది నిమిషాల, 16 సెకన్లలో తొలగించగలరు.

అడ్మిన్స్‌కు ఊరట..!

వాట్సాప్ తీసుకురానున్న ఈ ఫీచర్‌తో అడ్మిన్స్‌కు భారీ ఊరట కలిగే అవకాశం ఉంది. గ్రూప్స్‌లో నకిలీ వార్తలు లేదా హానికరమైన కంటెంట్‌లను అరికట్టడానికి గ్రూప్ అడ్మిన్స్‌కు తోడ్పడనుంది. గతంలో వాట్సాప్ గ్రూప్స్‌లో సదరు యూజర్లు పెట్టే మెసేజ్‌లకు పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మిన్స్‌దేనని ప్రభుత్వం తెలిపింది. దీనిపై బాంబే, మద్రాస్ హైకోర్టులు గ్రూప్ అడ్మిన్స్‌కు ఊరట కల్పించాయి. వాట్సాప్ గ్రూప్‌లో ఇతర సభ్యులు అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్‌ను బాధ్యులుగా చూడలేమని పేర్కొన్నాయి. తే మీకో గుడ్‌న్యూస్..!

## షుగర్ పేషెంట్లు గోరు చిక్కుడు కూర తింటే...

ఇందులోని ఆ గుణాల వల్ల...

చాలా మంది గోరు చిక్కుడును ఇష్టంగా తింటారు. ముఖ్యంగా గోరు చిక్కుడు కాయ ఫ్రైలో చారు వేసుకుని తింటే.. ఆ టేస్టే వేరు. కేవలం రుచికి మాత్రమే పరిమితమైపోలేదు మన గోకరకాయ. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు తనలో ఇముడ్చుకుంది కూడా. సాధారణంగా భారత్‌లోని పశ్చిమ, వాయవ్య ప్రాంతాల్లో, పాకిస్తాన్‌లోనూ గోరుచిక్కుడు విరివిగా పండుతుంది.

అమెరికా, మెక్సికో, ఆఫ్రికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో కూడా దీనిని విస్తారంగా పండిస్తారు. కరువు పరిస్థితులను తట్టుకుని మరీ పెరగడం గోరు చిక్కుడుకు ఉన్న లక్షణం. గోరుచిక్కుడును కూరలు తదితర వంటలతో పాటు, గోరుచిక్కుడు జిగురును పలు రకాల ఆహార ఉత్పత్తుల్లో వినియోగిస్తారు.



గోరు చిక్కుడులో ఉండే పోషకాలు
గోరు చిక్కుడులో ప్రొటీన్లు అధికం.
స్వల్పంగా పిండి పదార్థాలు, పీచు పదార్థాలు ఉంటాయి.
విటమిన్ ఎ, విటమిం బి1, బి2, బి3, బి5, బి6, బి9, విటమిన్ సి, విటమిన్ కె వంటివి గోరు చిక్కుడులో ఉంటాయి.
క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలను గోరు చిక్కుడు కలిగి ఉంటుంది.
గోరు చిక్కుడు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు
మధుమేహంతో బాధపడే వారికి గోరు చిక్కుడు వంటలు ఉపయోగకరం. రక్తంలో చక్కెర స్థాయిని ఇది నియంత్రిస్తుంది.
అంతేగాక గోరు చిక్కుళ్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.
అదే విధంగా కాల్షియం, ఫాస్ఫరస్ కలిగి ఉండటం వల్ల ఎముకలకు, కండరాలకు బలాన్నిస్తాయి.
గోరు చిక్కుడులో ఐరన్ ఉంటుంది. కాబట్టి రక్తహీనతను నివారించడంలోనూ ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుంది.
జీర్ణకోశాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను బయటకు పంపే గుణం దీనికి ఉంటుంది.
స్థూలకాయాన్ని అరికట్టడంలోనూ గోరు చిక్కుడు పాత్ర చెప్పుకోదగినదే.
గోరు చిక్కుడులోని హైపోగ్లైసియామిక్ గుణాలు ఒత్తిడిని తగ్గించడంలో తోడ్పడతాయి. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. యాంగ్జైటీని తొలగిస్తుంది.




# భూతల స్వర్గమంటే ఇదేనేమో!

ఒకటా రెండా.. ఎన్నెన్ని అందాలో


## పర్యాటక మంత్రం ఎటు వెళ్లినా.. సందర్శనీయ స్థలమే..

*విశాఖపట్నం : ప్రకృతి అందాలతో అలరారే విశాఖ పర్యాటకంగా కూడా గత రెండు దశాబ్ధాలుగా గణనీయంగా అభివృద్ధి చెందింది. ఒకవైపు సాగర సోయగాలు.. మరోవైపు ఎత్తైన తూర్పు కనుమల అందాలు ప్రపంచ పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. కొండ కోనలను చూసినా.. ప్రకృతి ఒడిలో సేదతీరుతున్న మన్యంలో అడుగు పెట్టినా.. అలల సవ్వడితో.. హొయలొలుకుతున్న సాగర తీరంలో అడుగులు వేస్తున్నా.. ఆధ్యాత్మిక శోభతో ఆహ్లాదపరిచే దేవాలయాలు.. ఏ చోటకు వెళ్లినా.. భూతల స్వర్గమంటే ఇదేనేమోనన్న అనుభూతిని అందిస్తుంది.*









2004 తరువాత నుంచి పర్యాటకంగా విశాఖ రూపురేఖలు మారిపోయాయి. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా నగరంలోనే కాకుండా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా సరికొత్త పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయో చూసొద్దాం రండి...

**మదిదోచే కైలాసగిరి:** ఆర్‌కే బీచ్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో కైలాసగిరి ఉంది. పచ్చని పార్కులు, ఆహ్లాద వాతావరణం, బీచ్ వ్యూ ఇక్కడ మంచి అనుభూతినిస్తాయి. కొండ కింద నుంచి రోప్ వే, రోడ్డు, మెట్ల మార్గాల ద్వారా పైకి చేరుకోవచ్చు.

**భీమిలి.. అందాల లోగిలి :** ఆర్‌కే బీచ్ రోడ్డు నుంచి 30 కిలోమీటర్ల దూరంలో భీమిలి ఉంది. తూర్పు తీరంలో పురాతన ఓడ రేవుల్లో ఒకటిగా పిలుస్తారు. గోస్తనీనది ఇక్కడ సముద్రంలో కలుస్తుంది. డచ్ పాలకుల సమాధులు, లైట్ హౌస్‌లు, బౌద్ధ మత ఆనవాళ్లు ఇక్కడ అనేకం. దీని ముందున్న రుషికొండ బీచ్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఈ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు రావడం విశేషం.

**జలజల జలపాతాలు..:** విశాఖ మన్యంలోకి వెళ్తే.. అడుగడుగునా జలపాతాలు హొయలుపోతూ కనిపిస్తుంటాయి. కటిక, చాపరాయి, సరయు, డుడుమ, కొత్తపల్లి, సీలేరు ఐసుగెడ్డ, పిట్టలబొర్ర, బొంగుదారి జలపాతాలతో పాటు చిన్న చిన్న జలపాతాలు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందిస్తున్నాయి.

**ఆంధ్రా ఊటీ.. అరకు.. :** విశాఖ మన్యం పేరు చెబితే.. పర్యాటకులు పులకరించిపోతారు. సముద్ర మట్టానికి 910 మీటర్ల ఎత్తులో ఉన్న అరకు వ్యాలీని సందర్శించేందుకు పర్యాటకులు ఉవ్విళ్లూరుతుంటారు. ఇది జలపాతాలు, క్రిస్టల్ క్లియర్ స్ట్రీమ్స్ , పచ్చని తోటలతో కళకళలాడుతుంటుంది. మంచు మేఘాల వంజంగి మేఘాలలో తేలిపొమ్మన్నది అంటూ టూరిస్టులు ఎంజాయ్ చేసే ప్రాంతం వంజంగి. పాడేరు మండలంలో ఉన్న వంజంగి కొండపైకి ఎక్కితే మేఘాలను తాకుతున్నట్లు అనుభూతిని పొందొచ్చు.

**బుద్ధం.. శరణం.. గచ్చామి... :** ఆర్‌కే బీచ్ నుంచి 16 కిలోమీటర్ల దూరంలో ప్రాచీన బౌద్ధ క్షేత్రాలు తొట్లకొండ, బావికొండ ఉన్నాయి. తొట్లకొండ తదితర ప్రాంతాలు నిత్యం పర్యాటకులను అలరిస్తున్నాయి.

**జంతు ప్రపంచం పిలుస్తోంది...:** ఆర్‌కే బీచ్ నుంచి 9 కిలోమీటర్ల దూరంలో జూపార్క్ ఉంది. ఎన్నో అరుదైన జంతువులు, వన్యప్రాణులు ఇక్కడ మనకు కనిపిస్తాయి. జూ ఎదురుగా ఉండే కంబాలకొండలో వన్యప్రాణులతో పాటు సాహస క్రీడలు, బోటింగ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.

**భలే మంచు ఊరు:** డిసెంబర్..జనవరి మాసాల్లో వాతావరణం సుమారుగా 0 డిగ్రీలకు పడిపోతూ.. ఆంధ్రా కాశ్మీరంగా పేరొందిన లంబసింగికి చలికాలంలో పర్యాటకులు క్యూ కడతారు. సముద్ర మట్టానికి ఈ ప్రాంతం 3600 మీటర్ల ఎత్తులో ఉంది. విశాఖ నగరానికి 101 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉదయం 10 గంటలైనా మంచు వీడకుండా శీతల గాలులు వీస్తు పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తుంది.

**వీఎంఆర్‌డీఏ పార్క్ :** ఆర్‌కే బీచ్ వ్యూను చూస్తూ పర్యాటకులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పిక్నిక్‌లు జరుపుకునేందుకు, ఆహ్లాదాన్ని పొందేందుకు అనువైన ప్రదేశం. ఇటీవలే రూ.35 కోట్లతో పార్క్‌ను అత్యాధునికంగా అభివృద్ధి చేశారు.

**అటు కురుసుర.. ఇటు టీయూ 142:** ఆర్‌కే బీచ్‌లో విహరించి కాస్తా ముందుకు వెళ్తే.. పర్యాటకులను ఆకట్టుకునే కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం ఉంటుంది. దాని ఎదురుగానే టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియం. ఇప్పుడు వీటి సరసన... సీ హారియర్ మ్యూజియం సిద్ధమవుతోంది. ఇంకాస్త ముందకెళితే విక్టరీఎట్ సీ దర్శనమిస్తుంది.

**పురాతన బొర్రా గుహలు.. :** మీరు చరిత్ర ప్రేమికులైతే, బొర్రా గుహలు ఉత్తమ పర్యాటక ఆకర్షణలలో ఒకటిగా నిలుస్తాయి. అరకులోయలోని అనంతగిరి కొండల మధ్య ఉన్న ఈ గుహలు వేల సంవత్సరాల పురాతనమైనవే కాదు.. దేశంలో కనిపించే అన్ని గుహలలో అతిపెద్దవి. పూర్తిగా సహజ సున్నపురాయితో తయారైన ఈ గుహలు ప్రకృతిలో కాలిడోస్కోపిక్, జలపాతాలతో పాటు రాళ్లపై పడే కాంతి చాలా రంగురంగులుగా దర్శనమిస్తుంటాయి. ప్రతి ఏడాది సుమారు 3 లక్షల మంది పర్యాటకులు ఈ గుహలను సందర్శిస్తుంటారు.

# నవ్వు మాత్రమే కాదు.. ఏడుపూ మంచిదే.. !

నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయన్నాడు మనసు కవి ఆత్రేయ. జైవిక భావోద్వేగాలలో ఏడుపు కూడా ఒకటి. ఎక్కువ ఆనందం లేదా బాధ కలిగినా వెంటనే కళ్ళలోంచి నీళ్లు ఉబికి వస్తుంటాయి. అయితే బాధతో వచ్చే కన్నీళ్లనే ఏడుపు అనడం పరిపాటి. ఏడుపంటే బాధకు చిహ్నం అనుకుంటాం కానీ, ఏడవడం వల్ల కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. టెక్నాలజీ ఎంత వేగంగా అభివద్ధి చెందుతుందో మనిషి కూడా అంతేవేగంగా దాన్ని అందిపుచ్చుకునేందుకు ఉవిళ్లూరుతున్నాడు. ఈక్రమంలో ఉరుకులుపరుగుల జీవనంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాడు. కాస్త స్ట్రెస్‌ను తగ్గించుకునేందుకు వ్యాయామం, లాఫర్ యోగా వంటివి ప్రయత్నించి సేదతీరుతున్నాడు. ఈ క్రమంలో మనిషి ఆరోగ్యానికి నవ్వు ఎంతముఖ్యమో ఏడుపు కూడా అంతే ముఖ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఏడవడం వల్ల లాభలేంటో చూద్దాం..



ఎక్కువ సమయం మనం దేనిగురించైనా బాధపడుతూ ఏడిస్తే మన మెదడులో ఆక్సిటోసిన్, ఎండార్ఫిన్ అనే ఫీల్ గుడ్ రసాయనాలు విడుదల కావడంతో శారీరక, మానసిక భావోద్వేగాలకు సంబంధించిన మార్పులు కలుగుతాయి.

ఈ రసాయనాలతో శరీరానికి నొప్పిని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది.

ఏడవడం వల్ల మెదడు శరీర ఉష్ణోగ్రతలు సంతులితంగా ఉంటాయి. దీంతో మనం సమన్వయంతో ఆలోచించగలుగుతాం అప్పుడప్పుడు ఏడవటం ద్వారా మన బి.పి కూడా కంట్రోల్ అవుతుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు ఏవీ దరిచేరవు.

కళ్ల నుంచి నీరు కారడం వల్ల కంటికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి మన కళ్లల్లో ఉండే దుమ్ము, మలినాలు బయటకు పోగొడతాయి.

కన్నీళ్లలో ఉండే ఐసోజైమ్‌లు .. క్రిములు, బ్యాక్టీరియాల నుంచి కన్నుకు రక్షణ కల్పిస్తాయి.

కన్నీళ్లు రావడం వల్ల చెడు ఆలోచనలు దూరం కావడంతోపాటు, మానసిక ప్రశాంతత కలిగి పాజిటివ్ ఆలోచనల వైపు దృష్టి మరులుతుంది.

కన్నీళ్లు మూడు రకాలుగా ఉంటాయి.

మొదటిది: బాసల్ టియర్స్... నిమిషానికి ఒకటి నుంచి రెండు మైక్రోలీటర్ల వరకు ఉత్పత్తి అయ్యే ఈ కన్నీళ్లు కళ్లను తేమగా ఉంచడంతోపాటు ఇన్‌ఫెక్షన్‌ల నుంచి కాపాడతాయి.

రెండోది: రెఫ్లెక్స్ టియర్స్..ఉల్లిపాయలు కోసినప్పుడు, కళ్లల్లో దుమ్మూధూళి పడ్డప్పుడు కళ్ల మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి.

మూడోది: ఎమోషనల్ టియర్స్..ఇది ఎక్కువగా భావోద్వేగాలకు గురైనప్పుడు కళ్లనుంచి నీరు ఉబికి వస్తుంది. దీని వల్ల మానసిక ఒత్తిడి దూరమవుతుంది. ఇదండీ కన్నీళ్ల కథ!

# టాప్ టు బాటమ్ సేమ్.. సేమ్.. చమక్కులు

***పువ్వుల నవ్వులు.. ప్లెయిన్ హంగులు కుచ్చుల చమక్కులు.. ఎంబ్రాయిడరీ మెరుపులు ఒకే రంగుతో ఆకట్టుకుంటే అది నేటి పార్టీవేర్ లెహంగా డ్రెస్ అవుతుంది. అంచుల రంగుతో ఓణీ.. అదే రంగుతో ఛోలీ అనే నిన్నటి కళ కు చుక్కను చుట్టి టాప్ టు బాటమ్ ఒకే కలర్.. ఒకే ప్రింట్.. ఒకే వర్క్... అంటూ లెహంగా డ్రెస్సులను కొత్త కళతో మెరిపిస్తున్నారు డిజైనర్లు. వేడుకులకు నిండైన కళను తీసుకువస్తున్నారు.***



### చిన్ని చిన్ని మార్పులు

ఒకే రంగుతో ప్లెయిన్ లెహంగా డ్రెస్ వెస్ట్రన్, గెట్ టు గెదర్ పార్టీలకు వన్నె తీసుకువస్తున్నాయి. ఇక ఒకే కలర్ లెహంగా, ఛోలీ, దుపట్టాపై కొన్ని ప్రింట్లు, మరికొన్ని ఎంబ్రాయిడరీ వర్క్‌తో చేసిన డిజైన్స్ వివాహ వేడుకలకు నిండుదనాన్ని తీసుకువస్తున్నాయి. వీటిలో ఫ్లోరల్ డిజైన్స్ నేటి మగువలను మరింతగా ఆకట్టుకుంటున్నాయి.

# ఇలా చేస్తే ముడతలు మాయం..

ముఖం కాంతిమంతంగా కనిపించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం చాలా మంది బ్యూటీ పార్లర్‌కు వెళ్లి డబ్బు ఖర్చు చేస్తారు. అయితే ఈ ఇంటి చిట్కాలు పాటిస్తే తక్కువ ఖర్చుతోనే మెరిసే మేని, మృదువైన, ముడతలు లేని ముఖ సౌందర్యం మీ సొంతమవుతుంది.

అరటిపండుతో ఇలా రెండు టీస్పూన్ల అరటిపండు గుజ్జులో టీ స్పూను తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పదిహేను నిమిషాల తరువాత కడిగేయాలి. రోజుమార్చి రోజూ ఈ విధంగా చేయడం వల్ల ముఖ చర్మం లోతుగా శుభ్రపడి మెరుపుని సంతరించుకుని యవ్వనంగా కనిపిస్తుంది. ఈ ప్యాక్ క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల వదులుగా మారిన చర్మం బిగుతుగా మారుతుంది.

క్యారట్ గుజ్జును కలిపితే అరటి పండు గుజ్జుతో క్యారెట్ గుజ్జును కలిపి ప్యాక్ చేసి ముఖానికి వేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. కావలసినవి: క్యారెట్ గుజ్జు 3 టేబుల్ స్పూన్స్, అరటిపండు గుజ్జు 2 టేబుల్ స్పూన్స్, పెరుగు అర టేబుల్ స్పూన్, తేనె పావు టేబుల్ స్పూన్. ముందుగా ఒక బౌల్ తీసుకుని... క్యారెట్ గుజ్జు, అరటిపండు గుజ్జు మిక్స్ చేసుకోవాలి. తరువాత ఆ మిశ్రమంలో పెరుగు, తేనె కలుపుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. తరువాత ముఖాన్ని చల్లని నీటితో శుభ్రం చేసుకుని ఆవిరి పట్టించుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు బాగా పట్టించి ఓ 20 నిమిషాలు పాటు బాగా ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీళ్లతో మొత్తం క్లీన్ చేసుకోవాలి. ఇలా వారానికి 2 లేదా 3 సార్లు చెయ్యడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి.



చెడు వాసన వస్తుంటే.... రెఫ్రిజిరేటర్‌లో చెడు వాసన వస్తుంటే... దూదిలో వెనిల్లా పౌడర్ వేసి ఫ్రిజ్‌లో ఒక మూలగా ఉంచితే చాలు. ఒక గంట సేపటికి చెడు వాసన మాయమైపోతుంది.

ఫ్లోరింగ్ టైల్స్‌ను ఎంత శుభ్రంగా తుడిచినా మురికిగానే కనిపిస్తుంటాయి. అలాంటప్పుడు అమ్మోనియా కలిపిన నీటిలో స్పాంజ్‌ను ముంచి టైల్స్ తుడిస్తే తళతళమెరుస్తాయి.

# తగ్గిపోతుంది. చాలాసేపు ప్రయత్నిస్తేనేగానీ ఏదీ గుర్తుకురాదు. మరి కారణం?



మనుషులను నడిపించేదే జ్ఞాపకం. కానీ వయసు పెరిగే కొద్దీ ఆ జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. వృద్ధాప్యం వచ్చే సరికి ఏదైనా గుర్తు చేసుకోవాలంటే కష్టపడాల్సి వస్తుంది. చాలాసేపు ప్రయత్నిస్తేనేగానీ ఏదీ గుర్తుకురాదు. మరి దీనికి కారణం మన మెదడులో మెమరీ ఫుల్ అయిపోవడమేనని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ వివరాలేమిటో తెలుసుకుందామా?

బాల్యం, యవ్వనం.. ఓ ట్రెజర్‌హంట్

సాధారణంగా ఒక వయసు దాటగానే ఆలోచనా శక్తి, జ్ఞాపకశక్తి తగ్గిపోతుంటాయి. ముఖ్యంగా 60 ఏళ్లు దాటినవారు ఏదైనా గుర్తు చేసుకోవడానికి కష్టపడుతుంటారు. మిగతా విషయాల్లో చురుగ్గా ఉన్నవారు కూడా ఈ విషయంలో ఇబ్బందిపడుతుంటారు. ఇదేమిటన్న దానిపై హార్వర్డ్, కొలంబియా, టొరంటో యూనివర్సిటీల శాస్త్రవేత్తలు ఒక పరిశోధన చేశారు. వివిధ దశల్లో మనిషి మెదడు తీరును పరిశీలించారు. బాల్యంలో ప్రతీది కొత్తగా, అద్భుతంగా తోస్తుందని. అనుభవంలోకొచ్చే ప్రతి విషయాన్ని ఆస్వాదించే సమయమని.. ఆ దశలోని ప్రతి జ్ఞాపకం ఇట్టే గుర్తుండిపోతుందని వారు చెప్తున్నారు. యవ్వనంలో అనుభవాలు, అనుభూతులు కూడా మెదడులో నిక్షిప్తమైపోతాయని.. అంటున్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ.. ఈ జ్ఞాపకాల దొంతరలు పెరిగిపోతాయని వివరిస్తున్నారు.

వృద్ధాప్యంలో ఎందుకు?

చాలా మందిలో ఒక వయసు దాటిపోయాక మెదడు శక్తి ఏమాత్రం తగ్గిపోకున్నా.. జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడం మాత్రం ఇబ్బందికరంగా మారుతుంటుంది. బాల్యం నుంచీ పేరుకుపోయిన జ్ఞాపకాల దొంతరలే దీనికి కారణమని శాస్త్రవేత్తలు తేల్చారు. వేలకొద్దీ జ్ఞాపకాల్లోంచి మనం అనుకున్న విషయాన్ని తిరిగి గుర్తుకు తెచ్చుకునేప్పుడు.. సదరు జ్ఞాపకాలతోపాటు, దానికి సంబంధమున్నవి కొన్ని, ఏమాత్రం సంబంధం లేనివి మరికొన్ని జ్ఞాపకాలు కూడా బయటికి (రిట్రీవ్) వస్తున్నట్టు గుర్తించారు. అలాంటి వాటిలో ఏది సరైనదని ఒక్కోసారి మెదడు గందరగోళానికి గురవుతూ ఉంటుందని తేల్చారు.



కొందరు వృద్ధులపై పరిశీలన జరిపి..

శాస్త్రవేత్తలు తాము గమనించిన అంశాలను ధ్రువీకరించడానికి కొన్ని ప్రయోగాలు కూడా చేశారు. యువత, వృద్ధుల మధ్య కొన్ని టాస్కులతో పోటీ పెట్టారు. ఇందులో విశ్లేషణ, ఇతర అంశాలకు సంబంధించి వృద్ధులు తమ అపార జ్ఞానంతో త్వరగా టాస్కులు పూర్తిచేసినట్టు గుర్తించారు. అంటే సృజనాత్మకతలో, నిర్ణయాలు తీసుకోవడంలో యువత కంటే ముందంజలో ఉన్నట్టు తేల్చారు. కానీ జ్ఞాపకశక్తికి వచ్చేసరికి వృద్ధులు ఇబ్బంది పడుతున్నట్టు గుర్తించారు. అయితే ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకాస్త లోతుగా పరిశోధన చేయాల్సి ఉందని చెప్తున్నారు. తమ పరిశోధన ఆధారంగా పెద్ద వయసువారు గందరగోళానికి గురికాకుండా ఉండటానికి.. వారిలో జ్ఞాపకశక్తి పెంచడానికి ఉన్న మార్గాల అన్వేషణపై దృష్టిపెట్టామని పేర్కొంటున్నారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# అందాల శ్రద్ధా నిలువెత్తు అందం

2008లో సిద్దు ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో నటించింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాలేదు. చేసిన చిన్న సినిమాలు సైతం భారీ విజయాలు సొంతం చేసుకోలేదు. అయితే ఆమె అందం ఇన్నాళ్లు ఇండస్ట్రీలో ఉండేలా చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 15 అవుతున్నా ఇప్పటికీ అదే అందం, అదే జోష్ ఆమెలో కనిపిస్తూ ఉంటుంది అంటూ అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి శ్రద్ధ అందాల ఫోటోలు వైరల్ అవుతున్నాయి. శ్రద్ధా దాస్ సినిమాలతో కంటే ఎక్కువగా సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోల కారణంగా వైరల్ అవుతూ ఉంటుంది. కేవలం హీరోయిన్‌గానే నటించాలి అని కాకుండా వచ్చిన ప్రతి ఒక్క అవకాశంను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసే శ్రద్ధా దాస్ లేడీ విలన్‌గానూ మెప్పించింది. ఆ మధ్య వరుసగా ఐటెం సాంగ్స్ ఆఫర్లను సైతం అందుకుంది. క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ సినిమాలు చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవుతూ, అప్పుడప్పుడు వెబ్ సిరీస్‌లు, చిన్న సినిమాలతో సందడి చేస్తూ వస్తోంది.

సోషల్ మీడియాలో శ్రద్ధా షేర్ చేసే ప్రతి ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ అమ్మడు ఎక్కువగా చీర కట్టు ఫోటోలతో నెటిజన్స్ ను కవ్విస్తూ ఉంటుంది. ఈసారి బ్లూ డ్రెస్‌లో థైస్ అందాలను చూపించడం ద్వారా కన్నుల విందు చేస్తుంది. టైట్ డ్రెస్‌లో శ్రద్ధా దాస్ చాలా అందంగా కనిపిస్తుంది అంటూ నెటిజన్లు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికీ యంగ్ హీరోలకు జోడీగా నటించగల సత్తా ఉన్న అదం ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తప్పకుండా ఈమె ముందు ముందు అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది.



# మినీ స్కర్ట్ లో మురిపించిన కపూర్ బ్యూటీ!

ఫ్యాషన్ వరల్డ్ లో శ్రద్ధా కపూర్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ప్రతీసారి సంథింగ్ స్పెషల్ డిజైనర్ దుస్తుల్ని ఎంపిక చేసుకుని హైలైట్ అవుతుంది. అదే డిజైన్ లో తనదైన మార్క్ హీటెక్కించే అందాల్ని అమ్మడు అంతే హైలైట్ చేస్తుంది. తాజాగా అమ్మడు గత రాత్రి జీక్యూ మెన్ ఆఫ్ ది ఇయర్ 2024 ఈవెంట్‌కు హాజరైంది. రెడ్ కార్పెట్ ని మరోసారి హీటెక్కించింది. కార్పెట్ పై ఎంత మంది భామలు వాక్ చేసినా? కపూర్ బ్యూటీని కొట్టే వాళ్లు లేనంతగా అలరించింది. నలుపు రంగు మినీ స్కర్ట్ లో అమ్మడు తళుకులీనింది. ఆఫ్-ది-షోల్డర్ బ్లాక్ దుస్తుల్లో మురిపించింది. వందశాతం ఒరిజినల్ నూలుతో తయారు చేసిన దు-స్తులివి. మినీ-లెంగ్త్ ఎంసెట్‌లో ప్లంగింగ్ నెక్‌లైన్, స్లీవ్‌లెస్ ఆఫ్-షోల్డర్ పట్టీలు, హిప్ వద్ద డబుల్ డార్ట్ , ఫిగర్-హగ్గింగ్ సిల్హౌట్ డ్రెస్ డిజైన్ ని మరింత హైలైట్ చేసాయి. అమ్మడి హైట్ ని మ్యాచ్ చేస్తూ ఎంతో పక్కాగా డిజైన్ చేసారు. క్రిస్టియన్ లౌబౌటిన్ నుండి బ్లాక్ అండ్ వైట్ హీల్డ్ బూట్‌లను ఎంచుకుంది.

జిమ్మీ చూ నుండి క్రిస్టల్ హార్ట్-షేప్ బ్యాగ్ - స్టేట్‌మెంట్ గోల్డ్ హూప్ చెవిపోగుల్లో మరింత అందంగా ఎలివేట్ అయింది. బోల్డ్ స్మోకీ ఐ షాడో కనుబొమ్మల్ని మిరంత అందంగా తీర్చిదిద్దింది. పెదాలకు లేత గులాబీ రంగు లిప్ స్టిక్ ఎంపిక చేసుకుంది. మొ-త్తంగా శ్రద్ధా కపూర్ అలంకరణ వావ్ అనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. మరి ఈ డిజైనర్ దుస్తుల ఖరీదు ఎంత అంటే? డేవిడ్ కోమా డ్రెస్ ధర 1,69,600. దీనిని ఆఫ్ ది షోల్డర్ వూల్ మినీ డ్రెస్ అని పిలుస్తారు. ఇక శ్రద్ధా కపూర్ ఇటీవలే స్త్రీ-2తో భారీ విజయం నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఏకంగా 800 కోట్ల వసూళ్లతో లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో సరికొత్త చరిత్ర రాసింది. ఉమెన్ సెంట్రిక్ చిత్రాల పరంగా ఈ రికార్డును ఇప్పట్లో కొట్టడం అసాధ్యం.



# బికినీలో స్టార్‌కిడ్ హొయలు

ప్రముఖ నటి పూజా భేడి నటవారసురాలు అలయ.ఎఫ్ పరిచయం అవసరం లేదు. ఈ భామ కెరీర్ ఆరంభమే నటిగా తనను తాను నిరూపించుకుంది. డ్యాషింగ్ పెర్ఫామెన్సెస్ తో యువతరంలో ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. కెరీర్ పరంగా సెలక్టివ్ గా ముందుకెళుతున్న ఆలయ ఎఫ్ ఇంతకుముందు సైఫ్ అలీఖాన్ లాటి సీనియర్ సరసనా ఓ సినిమాలో నటించింది. మరోవైపు సోషల్ మీడియాలోను బికినీ షూట్లతో ఈ కిల్లర్ బ్యూటీ యూత్ కి మైండ్ బ్లాక్ చేస్తోంది. తన 27వ పుట్టినరోజును పురస్కరించుకుని నవంబర్ 28న గోవాలో స్నేహితులు ప్రియమైనవారితో కలిసి ఫుల్ గా చిల్ చేసింది. పెద్ద తెరను మరింగించడంలో లేదా సోషల్ మీడియాల్లో చెలరేగడంలో ఈ బ్యూటీ స్టైలే వేరు. ఇటీవలే బర్త్ డే పార్టీ నుంచి కొన్ని ఫోటోలను తన అభిమానుల కోసం ఇన్ స్టాలో షేర్ చేసింది. గోవా ట్రిప్ లోంచి హిడెన్ ఫోటోషూట్లను ఒకటొకటిగా ఇప్పటికీ ఇన్ స్టాలో రిలీజ్ చేస్తోంది ఆలయ. తాజాగా పింక్ బికినీలో హొయలు పోతున్న ఓ వీడియో షూట్ ని ఇన్ స్టాలో షేర్ చేయగా అది తుఫాన్ స్పీడ్ తో యూత్ లోకి దూసుకెళ్లింది. ఈ వీడియోలో ఆలయ పింక్ బికినీ.. దానికి కాంబినేషన్ గా టోన్డ్ బాడీతో ధగధగలాడింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861